


16వ పేజీలో...

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

సమీక్ష సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 12, జులై 2024 16 పేజీలు




2 లో..

## సంపూర్ణ అభియాన్ అమలులో.. ఆదర్శంగా నిలవాలి

**జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తాం : కేంద్ర ప్రభారీ అధికారి డా.యోగితా రాణా**

కొత్తగూడెం కలెక్టరేట్, జూలై11 – ప్రభాతవార్త: సంపూర్ణ అభియాన్ సాధనలో ఆదర్శంగా నిలవాలని వ్యవసాయశాఖ జాయింట్ సెక్రటరి, కేంద్ర ప్రభారీ అధికారి డా.యోగితా రాణా అన్నారు. గురువారం జిల్లాలోని సింగభూపాలెం చెక్‌డ్యాం, వేపలగడ్డ అంగన్‌వాడి కేంద్రం, సర్వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్‌తో కలిసి సందర్శించారు. అనంతరం కలెక్టరేట్‌లో సంపూర్ణత అభియాన్‌పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో ఆకాంక్షిత జిల్లాలకు జిల్లాను ఆదర్శవంతంగా నిలపాలన్నారు. గుండాల మండలం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ రూపొందించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో వందశాతం లక్ష్యాలను సాధించి, జాతీయస్థాయిలో ఆవార్డులను సాధించాలన్నారు. వైద్యశాఖ, మహిళా శిశు

## సమస్యలతో.. సహజీవనం



2 లో..



చిన్న వర్షానికి కూడా చిత్తడిగా మారుతున్న వైనం

- కలెక్టర్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యమే

పాల్వంచ, ప్రభాతవార్త : “అసలు ఈ రోడ్డు... నిలిచిన వర్షపునీరు.... జనం రాకపోకలను సాగించలేక పడుతున్న ఇబ్బందులను చూసిన వారు ఖచ్చితంగా ఏదో మారుమూల ప్రాంతమనే అనుకుంటారు కదా... ఎందుకంటే చాలా వరకు మారుమూల గ్రామాలకు రోడ్ల సౌకర్యాలు అంతగా ఉండవు. చినుకు పడితే చిత్తడిగా మారే రోడ్లు, రోడ్లపై నిలిచే వర్షపునీరు, ఇళ్ల మధ్యలో వర్షపునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంటాయి... ఇవన్నీ పల్లెటూళ్లలో చూస్తుంటారు... కానీ మున్సిపాలిటీలో కూడా అలాంటి ఏరియా ఉంది...




## పోలీస్ శాఖలో అసలు ఏం జరుగుతోంది

**అవినీతి ముందు నిజాయితి ఓడిపోయిందా**

**ఆత్మహత్యను ప్రేరేపించింది ఎవరు**

**ఇంటి దొంగలను చక్కదిద్దలేరా**

**మంచివాళ్లకు చెడ్డవాళ్లకు తేడా ఏంటి**

**ఎక్కడ విన్నా చర్చోపచర్చలే నిదర్శనం**

2 లో..

క్రైం ఖమ్మం, ప్రభాతవార్త: పోలీస్ వ్యవస్థలో కింది స్థాయి నుండి మొదలుకొని ఉన్నతస్థాయి అధికారుల వరకు మంచి చెడులు సమాన రీతిలో కొలమానంగా విధులను పర్యవేక్షిస్తారు. ఆ శాఖలో ముక్కుసూటిగా వ్యవహరిస్తూ ముందుకు పోయి ఎంతో మంది అధికారులు సిబ్బంది ఉండడం సహజం, ఒక్కోసారి పని ఒత్తిడిలో మానసిక స్థితి ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. ఇది ప్రస్తుతం పోలీస్‌శాఖలో నడుస్తున్న నిజాయితీకి మచ్చుతునక. ఇటీవల కాలంలో పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో



అశ్వారావుపేట-ప్రభాతవార్త

8వ పేజీలో...

## ఎంఎల్ఎ గారూ.. ఈ డ్రెయిన్ పనులు చూడండి

అధికశాతం కోడ్ చేశారు

కాంక్రీట్‌కి వాటర్ క్యూరింగే లేదు

చేశామంటూ బుకాయింపు

నీళ్ళు పోయలేదని ఫిర్యాదు వచ్చిందన్న డిఈఈ

కొన్నిచోట్ల నాసిరకం పునాది

రింగ్‌రోడ్‌లో చిరువ్యాపారులపై ఆర్అండ్‌బి దౌర్జన్యం

సూపర్ ఎలివేషన్ పేరుతో పేదల పొట్టలు కొడతారా

50 అడుగుల పరిధిలో ఎవరికీ అభ్యంతరం లేదు

## మావోయిస్టుల వలన ఏ మాత్రం ఉపయోగం లేదు

-మూఢనమ్మకాలను నమ్మకండి

-వైద్యశాలకు రండి ఆరోగ్యంగా ఉండండి

-ఆదివాసీల చెంతకు వైద్య సేవలు

-చెన్నాపురం హెల్త్‌క్యాంపులో ఎస్పీ రోహిత్‌రాజ్



16వ పేజీలో...

# సంపూర్ణత అభియాన్ అమలులో ఆదర్శంగా నిలవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

సంక్షేమశాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇంటింటి సర్వేలను నిర్వహించి పోషకాహారం లేమితో ఉన్న చిన్నారులను గుర్తించి వారికి సరైన పోషకాలను అందించాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి జిల్లాలో 1.85లక్షల రైతులు 5.56లక్షల ఎకరాల భూమి సాగులో ఉందన్నారు. రైతుల భూమికి భూసార పరీక్షలను నిర్వహించాలని, కొత్తగూడెంలో భూసార పరీక్షా కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అప్పటి వరకు వ్యవసాయ కళాశాలలో పరీక్షకేంద్రంలో భూసార పరీక్షలను నిర్వహించారు. జిల్లాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ.. ఐఏఎస్‌గా తన తొలి పోస్టింగ్ భద్రాచలంలో సేవలందించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామన్నారు.

సమీక్షకు ముందు సింగభూపాలెం డ్యాంను పరిశీలించారు. డ్యాం నిర్మాణానికి మంజూరైన నిధులు, పూర్తి చేసిన పనుల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత ఎలా ఉందని స్థానికులను అడిగారు. ప్రజాధనాన్ని వెచ్చిస్తు చేపట్టిన నిర్మాణమని వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని, పర్యవేక్షించాలని రైతులకు సూచించారు. చెక్‌డ్యామ్‌కు ఇరువైపులా మొక్కలను నాటాలన్నారు. చెక్‌డ్యాం అవతలివైపుకు వెళ్లడానికి పంటలను తరలించడానికి సరైన రహదారి లేదని రహదారిని మంజూరికి అవకాశాలను పరిశీలించాలని రైతులు విన్నవించగా జిల్లా కలెక్టర్‌ను పరిశీలించి, ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం వేపలగడ్డ అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఉన్న తాగునీటి వసతిని పరిశీలించి, గర్భిణీ స్త్రీలతో ముచ్చటించారు. వారికి పోషకాహారం, టీకాలను సకాలంలో అందున్నాయా అని అడిగి వివరాలను తెలుసుకున్నారు. కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముందు కాన్పు సీజేరియనా, నార్మల్ డెలివరీనా అని అడిగిన ప్రశ్నకు సీజేరియన్ అని చెప్పిన సమాధానానికి కాన్పు సమయంలో ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అక్కడ నార్మల్ డెలివరికి అధిక ప్రాధాన్యతను ఇస్తారని సూచించారు. అంగన్‌వాడి రిజిస్టర్‌లను పరిశీలించారు. గర్భిణీలకు శ్రీమంతం వేడుకలను ఘనంగా నిర్వహించి, మొక్కలను నాటారు.

సర్వారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. హైరిస్క్ రిజిస్టర్ నమోదులో లోపాలను గుర్తించి ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలన్నారు. మందుల పట్టికను అందరికి అర్థమయ్యేలా తెలుగులో బోర్డును ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టరేట్‌లో మహిళా ఉద్యోగుల పిల్లల సంరక్షణకు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభారీ కార్యదర్శి పవన్, అదనపు కలెక్టర్ విద్యాచందన, కేవీకే. శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాసరావు, సీపీఓ శ్రీనివాసరావు, జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్‌నాయక్, నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు అర్జున్‌రావు, విద్యాశాఖాధికారి వెంకటేశ్వరాచారి, మహిళా శిశు సంక్షేమాధికారి విజేత, పశుసంవర్థకశాఖ అధికారి పురందేశ్వర్, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, గుండాల ఎంపీడీవో సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతోనే సహజీవనం..

**- మమ్మల్ని కూడా పట్టించుకోండి సారూ....!!**

**- పేరుకు మాత్రమే మున్సిపాలిటీ... రోడ్లు లేక ప్రజల ఇక్కట్లు**

**- చిన్న వర్షానికి కూడా చిత్తడిగా మారుతున్న వైనం**

**- కలెక్టర్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యమే**

**- ఇక్కట్లు పడుతున్న నెహ్రూనగర్ వాసులు...**



**పాల్వంచ, జూలై 11 - ప్రభాతవార్త:**

"అసలు ఈ రోడ్డు... నిలిచిన వర్షపునీరు.... జనం రాకపోకలను సాగించలేక పడుతున్న ఇబ్బందులను చూసిన వారు ఖచ్చితంగా ఏదో మారుమూల ప్రాంతమనే అనుకుంటారు కదా... ఎందుకంటే చాలా వరకు మారుమూల గ్రామాలకు రోడ్ల సౌకర్యాలు అంతగా ఉండవు. చినుకు పడితే చిత్తడిగా మారే రోడ్లు, రోడ్లపై నిలిచే వర్షపునీరు, ఇళ్ల మధ్యలో వర్షపునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంటాయి... ఇవన్నీ పల్లెటూళ్లలో చూస్తుంటారు... కానీ మున్సిపాలిటీలో కూడా అలాంటి ఏరియా ఉంది... ప్రజలు అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని సమస్యలతో సహజీవనం సాగించక తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు.

నియోజకవర్గంలోని పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కేఎల్‌ఆర్ డిగ్రీ కాలేజీ వెనుక వైపు ఉన్న నెహ్రూనగర్ వాసుల గోడు ఇది... పేరుకు మాత్రమే మున్సిపాలిటీ కానీ అభివృద్ధికి నోచుకోక నడిచేందుకు రోడ్డు లేక నడిచే దారి కూడా పూర్తిగా వర్షపు నీటితో జలమయం కావడంతో ప్రజలు నానా యాతన పడుతున్నారు. పెద్ద వర్షం వస్తే మాత్రం ఆ ప్రాంతమంతా మినీ ట్యాంక్‌బండ్‌ను తలపిస్తోందని చెప్పక తప్పదు. తమ పరిస్థితిని గత ఏడాది నుంచి అధికారులకు, కలెక్టర్‌కు విన్నవించుకున్నా కానీ ఎవరు పట్టించుకోవడం లేదు. స్థానికులు కొందరు మున్సిపల్ అధికారులను కలిసి రోడ్డు పరిస్థితిని వివరించినా మావైపు కన్నెత్తి కూడా చూడటం లేదని కాలనీ వాసులు రోధిస్తున్నారు. మోకాళ్లలోపు వర్షపు నీటిలోనే మా పిల్లల్ని బడికి పంపించాల్సి వస్తోందని, మా ఇళ్లవైపు ఆటోలు కూడా రావడం లేదని, ఏదైనా అత్యవసరమైతే ఈ నీటిలోనే బ్రేక్ డాన్సులు వేస్తున్నట్లు నడుచుకుంటూ అవతలి వైపునకు వెళ్లి ఆటో ఎక్కాల్సిన దుస్థితి నెలకొందని చెప్తున్నారు.

**- మమ్మల్ని కూడా పట్టించుకోండి సారూ....!!**

అయ్యా... మేమంతా నెహ్రూనగర్ వాసులం. పాల్వంచ మున్సిపాలిటీలోనే మేం కూడా ఉంటున్నాం. అన్ని ప్రాంతాలు బాగున్నాయి. మా కాలనీలో మాత్రం అన్ని సమస్యలే ఉన్నాయి. సమస్యలతో సహజీవనం చేస్తున్నాం. మీరైనా పట్టించుకోండి సారూ... అంటూ ప్రజలు ధీనంగా అర్థిస్తున్నారు. నూతనంగా నియమితులైన కలెక్టర్ సార్ మమ్మల్ని కనికరించాలని కోరుకుంటున్నారు. అదే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే కూడా మా ప్రాంతంలో నెలకొన్న సమస్యలన్నింటిని పరిష్కరించాలని, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడే ఎమ్మెల్యే మాకు రోడ్డు నిర్మాణం చేయిస్తారని ప్రజలు ఆశపడుతున్నారు. అదే విదంగా అధికారులు స్పందించి తక్షణం రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారు.

# మెడికల్ కళాశాల భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**40ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల**

**ఖమ్మం, జులై 11, ప్రభాతవార్త:**

ఖమ్మం అర్బన్ మండలం బల్లేపల్లి, రఘునాథపాలెం మండలం రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 40ఎకరాల్లో నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవనాల నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆదర్శ కళాశాలగా భవనాల నిర్మాణం ఉండాలని ఆయన అన్నారు. భవనాల నిర్మాణం నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని, స్థల సమస్యలు ఉంటే త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ సందర్భంగా స్థలం అంత కలియ తిరుగుతూ, కళాశాలకు సంబంధించి భవనాల నిర్మాణంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డివోగణేష్, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, తహాశీల్దార్లు సిహెచ్. స్వామి, విల్సన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో అసలు ఏం జరుగుతుంది

**(మొదటి పేజీ తరువాయి..)**

బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి సమన్వయ లోపించి మొత్తం వ్యవస్థకు మచ్చ తెచ్చుకుంటున్నారు. ఇటీవల కాలంలో సూపరి ఇయర్, సబార్డినేట్ తేడాల మద్య ఇచ్చిపుచ్చుకునే దోరణి కొరవడిందని చెప్పవచ్చు. విధి నిర్వహణలో ఒత్తిడిలో ఉండడం సహజం, ఇంట్లో తప్పు చేస్తే తల్లిదండ్రులు మందలిస్తుంటారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే సమన్వయ లోపించిరోడ్డున పడటంతో వారిని గాడిలో పెట్టాల్సిన ఆవశ్యకత ఉంది. ఈ విషయంలో ఎక్కడ ఉన్న నలుగురు చేరిన దగ్గర ఉన్న చర్చోపచర్చలే వినిపిస్తున్నాయి. మానవీయ కోణంలో మంచి చెడు వ్యవస్థలో మొక్కై వంగితే మానై వంగదన్న సామెతగా పోలీస్‌శాఖలో జరుగుతున్న పరస్పర గొడవలు గాడి తప్పి బజారున పడ్డాయి. దీనికి పరిష్కారమేంటి తెలంగాణ మల్టీజోన్-1 పరిధిలో ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్న ఫోన్‌శాఖలో మాయని మచ్చ తెచ్చిపెడుతుంది. ఈ కోణంలో పరిశీలిస్తే చాలా మంది సస్పెండ్ గురికావడం, అటాచ్‌మెంట్లు, బదిలీలు చోటు చేసుకోవడం సర్వసాధారణం, తాజాగా ఓ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బందికి మద్య లోపించిన సమన్వయం వల్ల ఓ దళిత ఎస్సై బలి పశువు కావాల్సి వచ్చింది. మొగ్గలోనే తెలుసుకొని పరిష్కార మార్గం చూపి తుంచి వేసినట్లయితే ఆ ఎస్సై కుటుంబం ఆనాధ కావాల్సిన పరిస్థితులు ఉండేవికావు. అవినీతిపై యుద్ధం చేయాల్సిన ఆ పోలీస్ అధికారి కిందిస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే పైస్థాయి అధికారులు కిందిస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకునేలోపే పై అధికారులు రంగంలోకి దిగి వాస్తవ పరిస్థితులు విచారణ నిర్వహించి గట్టి చర్యలు తీసుకొని ఉంటే ఆ ఎస్సై బ్రతికి ఉండేవారమో అవినీతి ముందు నిజాయితి ఓడిపోయిందా పోలీస్ శాఖలో ఇలాంటి దారుణమైన సంఘటన జరిగిన తీరుపై తెలంగాణ వ్యాప్తంగా పోలీస్ కుటుంబంలోని తల్లిదండ్రులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. అశ్వారావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ మృతితో ఇకనైనా క్రమశిక్షణతో పేరుగాంచి పరిస్థితులు చక్కదిద్ది రాబోవు రోజుల్లో సత్ప్రవర్తనలో మార్పు తీసుకువస్తారనే భావన ప్రజల్లో నెలకొని ఉంది. నేలకొరిగిన దళిత ఎస్సై శ్రీనివాస్ మృతికి కారకులు ఎవరైనా కన్నతల్లిదండ్రులు కట్టుకున్న భార్యను వదిలి తనకు ఉన్న ఇద్దరు పసిబిడ్డలను దిక్కులేని వాళ్లను చేసి సమాజానికి దైర్యం ఇచ్చే సాహసం చేయలేక ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. దివంగత శ్రీనివాస్ ఆపోలీస్ స్టేషన్‌లో జరిగిన పరిణామాలపై ఎదురించే పరిస్థితి లేకపోవడంతో ఆత్మహత్య శరణ్యమని భావించి ఈ లోకం నుండి వెళ్ళిపోయారు. తనకు తానే ఆత్మహత్య చేసుకొని కుటుంబ సభ్యుల్ని దిక్కులేని వాళ్లను చేసి దేవుడే దిక్కు అని దారిచూపుతూ మానసికంగా వేదించి తన ప్రాణాలు కోల్పోయే స్థితికి కారకులెవరైనా అలాంటి వారిపై ముందస్తుగా చర్యలు తీసుకుని ఉంటే ఈ పరిస్థితులు జరిగి ఉండేవి కావు. ఆత్మహత్యకు కారకులైన సంబంధిత అధికారిణి పై అధికారులు సిబ్బందిని అటాచ్‌మెంట్ చేసి చేతులు దులుపుకున్నారే తప్ప మరక మాత్రం మాయని మచ్చగా మిగిలిపోయింది. ఏది ఏమైనా క్రమశిక్షణ రాహిత్యం కొరవడినప్పటికి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పోలీస్ శాఖలో మంచి అధికారులు ఉన్నప్పటికి ఎక్కడో చోట జరుగుతున్న పొరపాట్లకు చెక్‌పెట్టాల్సి ఉంది. ఇది ఇలా ఉండగా పోలీస్‌శాఖలో అసలు ఎంజరుగుతుందన్న ప్రశ్న ఉత్పన్నంకాకముందే ఇంటి దొంగలను సరిద్దిలేరన్న కోణంలో రాబోయే రోజుల్లో తెలంగాణ నూతన డిజిపిగా పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ జితేందర్ దృష్టి సారించాలని ప్రజలు, ప్రజా సంఘాలు విధి నిర్వహణలో తమ కుమారుడిని కోల్పోయిన కుటుంబ సభ్యులు దళిత సంఘాలు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.

# మంత్రి పొంగులేటి చొరవతో త్వరలో చెక్ డ్యాంల నిర్మాణం

**క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి**

**ఖమ్మం రూరల్, జులై 11, ప్రభాతవార్త:**



రైతులకు వేసవిలో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా, భూగర్భ జలాల నిల్వలు పెరిగేలా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టబోతున్నారని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల దేవస్థానం వద్ద మున్నేరు కాలువను పరిశీలించారు. ఆలయ అవసరాలు స్థానిక రైతులకు ఉపయోగపడేలా ఇక్కడ మినీ చెక్‌డ్యాం నిర్మాణం అవసరాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగులేటి రైతులెవరికి ఇబ్బంది రాకుండా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ వెంకటేశ్వరరావు, డిఈలు మన్మధరావు, తాళ్లూరి నరేష్, రమేష్‌రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు ఏనుగు వెంకటరెడ్డి, మద్ది కిషోర్‌రెడ్డి బోడా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

### - ప్రెసిడెంట్‌గా మల్కం వీరభద్రం ఏకగ్రీవ ఎన్నిక

*జూలూరుపాడు, జూలై 11 - ప్రభాతవార్త:*



ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) చంద్రుగొండ ఆటో అడ్డా నూతన కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. ఆటో యూనియన్ ప్రెసిడెంట్‌గా మల్కం వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్‌గా పత్తిపాటి మోహన్‌రావు, కోశాధికారిగా పాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా నేలాల నవీన్‌ను ఎన్నుకునానరు. సలహాదారులుగా తాటి అరుణ్, కొమ్ముగిరి కామేశ్వరరావు, ముఖ్య సలహాదారులు బాపట్ల పూర్ణచంద్రరావు, వల్లమల సాంబయ్య, నల్లగట్ల జమలయ్యను ఎన్నుకున్నారు.

## సీతారామా ప్రాజెక్టు నీళ్లు జూలూరుపాడు మండలానికి అందించాలి



*జూలూరుపాడు, జూలై 11 - ప్రభాతవార్త:*

సీతారామా ప్రాజెక్టు నీళ్లను జూలూరుపాడు మండలానికి అందించాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపందా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బానోత్ ధర్మ అద్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ, టీడీపీ నుంచి ఆరం రామయ్య, సహకార సంఘం చైర్మన్ చీమలపాటి బిక్షం, సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్, సీపీఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బీఆర్ఎస్ నాయకులు మూడ్ చిట్టిబాబు, ఎన్డీ నుంచి వల్లోజు రమేష్, బీఎస్పీ నుంచి తంబర్ల నర్సారావులు మాట్లాడుతూ.. జిల్లాలో సాగునీరు అందించేందుకు సుమారు రూ.8 వేల కోట్లతో సీతారామా ప్రాజెక్టును నిర్మించారని, ఆ నీరు జిల్లా ప్రజలకు అందిచంకుండా ఖమ్మం జిల్లాకు అందించేందుకు వినోభానగర్ నుంచి ఏన్కూరుకు లింకు కెనాల్ నిర్మాణాన్ని చేపట్టారని, ఇది ఈ జిల్లా ప్రజలకు జూలూరుపాడు మండల ప్రజలకు తీరని లోటని అన్నారు. ఈ సమావేశంలో తిరువెంగళరాజు, యాసా రోశయ్య, లకావత్ శ్రీనివాస్, కంగాల వెంకటమ్మ, తోటకూరి నరేష్, ముల్లపాటి సత్యనారాయణ, రాజా వెంకటేశ్వర్లు, శ్రీను, వీరభద్రం, జవహర్‌లాల్ పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్స్ అందజేత




*పాల్వంచ క్రైం, జూలై 11 - ప్రభాతవార్త:*

పట్టణ పరిధిలో దొంగిలించబడిన మూడు ఆండ్రాయిడ్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా స్వాధీనం చేసుకొని వినియోగదారులకు పట్టణ ఎస్సై బాణాల రాము అందజేశారు. పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఫోన్లు, బైక్‌లు దొంగతనాలు జరుగుతున్నందున ప్రజల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనబడితే 100కి డయల్ చేయాలని చెప్పారు.

## పీనల్ రెంట్ నిలుపుదల చేయాలి

### - జీఎంను కలిసిన రజాక్



*రుద్రంపూర్, జూలై 11 - ప్రభాతవార్త:*

ఏరియాలోని డబుల్ క్వార్టర్స్ ఉన్న కార్మికుల నుంఇ పీనల్‌రెంట్ కట్ చేస్తున్నారని, పీనల్ రెంట్ నిలుపుదల చేయాలని ఏరియా జీఎం శాలెంరాజును ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. ప్రస్తుతం ఏరియాలో ఉన్న ఈ క్వార్టర్స్ 70 నుంచి 80 సంవత్సరాల పాత కాలం నాటివి, ఇవి కౌన్సిలింగ్, నాన్ కౌన్సిలింగ్ ద్వారా ఉద్యోగులకు కేటాయించడం జరుగుతుందని, అందులో భాగంగా కార్మికులు కౌన్సిలింగ్ ద్వారా తీసుకున్న క్వార్టర్స్ రిపేర్ చేయించి అందులో పోయే సరికి ఆరు నెలల నుంచి సంవత్సరం పడుతున్నందున పాత క్వార్టర్, కౌన్సిలింగ్ ద్వారా వచ్చిన క్వార్టర్స్ వీరి పేరు మీదనే ఉండటంతో డబుల్ క్వార్టర్స్ ఉందని యాజమాన్యం దీనిని పరిగణలోకి తీసుకొని కొన్ని వేల రూపాయాల వరకు కార్మికుల వద్ద పీనల్ రెంట్ వసూలు చేస్తుందని, అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి నిలుపుదల చేయించాలని కోరారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ



*కొత్తగూడెం, జూలై 11 - ప్రభాతవార్త:*

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. పోస్టాఫీస్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజల్లో కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్దతుల గురించి అవగాహన కల్పిస్తూ చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని, జనాభా పెరుగడం వల్ల చాలా సమస్యలు వసానతయని, మోర్ పాపులేషన్ మోర్ పొల్యూషన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్ట్ బాలాజీ నాయక్, డాక్టర్ చైతన్య, డాక్టర్ స్పందన, డాక్టర్ మధువరన్, డాక్టర్ రాకేష్, డిప్యూటీ డెమో మొహిద్దీన్‌లు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడికి నిరసన

### - డీఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన జర్నలిస్టులు



*కొత్తగూడెం అర్బన్, జూలై 11 - ప్రభాతవార్త:*

హైదరాబాద్ ఉస్మానియా యూనివరినసటీలో డీఎస్సీ అభ్యర్థుల ఆందోళనను కవర్ చేస్తున్న జీ టీవీ జరననలిస్టు చరణ్‌పై పోలీసులు దాడి చేయడం సరికాదని, ఈ దాడిని రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. జీటీవీ జర్నలిస్టు, కెమేరామెన్‌పై దాడులను జిల్లా జర్నలిస్టులు ముక్తకంఠంతో ఖండించారు. అనంతరం డీఎస్పీకి వినతి పత్రాన్ని అందించారు. విధి నిర్వహణలో ఉండే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కల్లోజి శ్రీనివాస్, ఇమంది ఉదయ్‌కుమార్, రాజేష్, శేఖర్, నాగేశ్వరరావు, కలీం, శివ, కవటం శ్రీనివాస్, గౌస్, ఉమాకాంత్‌లు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్సపొందుతూ కారు డ్రైవర్ మృతి

*మధిరరూరల్, జూలై 11, ప్రభాతవార్త:*



మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామం మంగళ ారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కారు డ్రైవ ర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. మడుపల్లి గ్రామానికి చెందిన అంకె రమేష్ కారులో మధిర వైపు వస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి పక్కనే పొలాల్లోకి దూసుకెళ్లి సమాధి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్‌ను ఖమ్మంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతిచెందాడు. రమేష్ మృతదేహానికి మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం మడుపల్లి గ్రామానికి తరలించారు. రమేష్ మృతితో కుటుంబసభ్యులు, బంధువులు కన్నీళ్లపర్వంతమయ్యారు.

## పేకాట రాయుళ్ళ అరెస్ట్

*పెనుబల్లి, జులై 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మర్లకుంట గ్రామ శివారు పంట కాలువ ప్రక్కన కొంత మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పోలీస్‌లు అక్కడకు చేరుకుని పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నంలో వారిలో నలుగురు వ్యక్తులు పరారయ్యారు. పట్టుబడిన వారి వద్ద నుండి రూ. 23 వేల నగదు, నాలుగు మోటార్ సైకిళ్ళు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పర్యారైన వారి కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## మాజీ వ్యవసాయశాఖ అధికారి జగన్మోహన్‌రావు మృతి

*సత్తుపల్లి, జూలై 11, పభాతవార్త:*



వ్యవసాయశాఖ అధికారిగా వివిధ హోదాలలో విధులు నిర్వహించిన విశ్రాంత ఉద్యోగి కె. జగన్మోహన్‌రావు విశ్రాంత జీవితాన్ని కొనసాగిస్తూ గురువారం మృతి చెందారు. ఈయన మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆయన భౌతిక కాయానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాతృ శాఖలో పని చేస్తూ మండల అభివృద్ధి అధికారిగా తాను పని చేసిన మండలాల్లో విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. విశ్రాంత జీవితంలో సైతం ఆయన సామాజిక, ఆధ్యాత్మికత రంగాల్లో తన వంతు కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, సత్తుపల్లి జిల్లా సాధన ఉద్యమాల్లో పూర్తిగా మమేకమయ్యారని గుర్తు చేశారు. జగన్మోహన్‌రావు మృతికి నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు చెంచిరెడ్డి, కేశవరెడ్డి, బద్రుద్దీన్, రామిశెట్టి సుబ్బారావు, ప్రకాశరావు, అద్దంకి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో నూతన ఓపిజి యంత్రానికి పూజలు

*బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ ఆస్పత్రిలో డెంటిస్ట్ విభాగంలో డెంటిస్టులు భాగంలో గురువారం ఎండిఎస్ కార్యక్రంలో భాగంగా నూతన ఓపిజి యత్రాన్ని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ.వికాస్ బాటియా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన దంత సేవలను అందించేందుకు ఓపిజి యంత్రం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాహుల్ నారంగ్, డా॥అభిషేక్ అరోరా, డా॥సంగీత సంపత్, బిపిన్ వర్గాస్, డా॥అనురాధ్ నేగి, డా॥ప్రణీత, డా॥విజయ్, డా॥శ్యామల తదితరులున్నారు.




## పోస్టల్ శాఖ ద్వారా ఆర్థిక భరోసా పొందండి

**-సీతారాంపురం గ్రామంలో పోస్టల్ శాఖ గ్రామసభ**

**-పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జాతీయ తపాలా శాఖ ద్వారా ఖాతాదారులు ఆర్థిక భరోసా పొందడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని భద్రాచలం నార్త్ సబ్ డివిజన్ పోస్టల్ ఏఎస్పీ ఐ.అశోక్‌కుమార్ తెలిపారు. దుమ్ముగూడెం మండలం సీతారాంపురం గ్రామంలో భద్రాచలం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. సీతారాంపురం బ్రాంచ్ పోస్టుమాస్టర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో ఏఎస్పీ ఐ.అశోక్‌బాబు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. ముఖ్యంగా గ్యాస్ పాలసీ, ఇన్సూరెన్స్ పాలసీ, పొదుపు భీమా సేవలు తదితర పథకాల ద్వారా ఆర్థిక భరోసాను పోస్టల్ శాఖ అందిస్తోందని ఆ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పోస్టల్ శాఖలో ఖాతా కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐపీటీబీ మేనేజర్ జగదీష్, మెయిన్ వర్సెస్ దుర్గాప్రసాద్, గోపాల్, పోస్టల్ సిబ్బంది సాగర్, మైత్రి, నవ్య, కిరణ్, పవన్, ప్రజలు పాల్గొన్నారు.

## దత్తశేషసాయిబాబా వారి మందిరంలో ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా వారి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబా వారికి సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. నూతన పట్టువస్త్రాలతో బాబా వారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో బాబా వారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు వీ.టీ.వీ.రమణారావు, కెల్లా శేఖర్, కెల్లా ప్రకాష్, బైరెడ్డి జయవెంకటరమణ, శ్రీరాములు, వేణు, పలువురు గ్రామపెద్దలు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న కలెక్టరేట్ ముందు జరిగే నిరసనను జయప్రదం చేయండి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర పెన్షనర్‌ల జేఏసీ ఆద్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్‌ల అపరిశృ్కత సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 15వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపి జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందజేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆల్‌పెన్షనర్ల్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు గురువారం ఒక పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. కలెక్టర్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఛీఫ్ సెక్రటరి హైద్రాబాద్‌కు మెమోరాండంను అందజేసి సమస్యలను విన్నవించి, పరిష్కార దిశగా కృషి చేయడానికి కోరనున్నట్లు తెలియజేశారు.

## ఎమ్మెల్యే డా.తెల్లంను మర్యాదపూర్వకంగా కలిసిన సేవాదళ్ సభ్యులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*




నూతనంగా సేవాదళ్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన సేవాదళ్ సభ్యులు గురువారరం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో భద్రాచలం నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు పిలకా నాగేందర్‌రెడ్డి, దుమ్ముగూడెం మండలం సేవాదళ్ అధ్యక్షుడు కొమ్ము రంజిత్‌కుమార్, చర్ల మండలం సేవాదళ్ అధ్యక్షుడు చల్లకోటి వాసుదేవరావు, వెంకటాపురం సేవాదళ్ అధ్యక్షుడు గూడపాటి ఆదిత్య, వాజేడు సేవాదళ్ అధ్యక్షుడు రాగింవేపలకల రాంబాబు, చంద్రగొండ మండలం సేవాదళ్ అధ్యక్షుడు బలంగా శ్రీనివాస్‌రావు, కార్యదర్శి రాంబాబు, సేవాదళ్ సెక్రకిర కుదమూరి దయాకర్‌రావు, అశ్వారావుపేట బీ.బ్లాక్ అధ్యక్షుడు లక్ష్మణరావు, చేపల మడుగు మనోహర్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

**-ఆపత్కాలంలో రక్తదానం**

**-వెల్లువెత్తుతున్న ప్రశంసల పర్వం**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణం అశోక్‌నగర్ కాలనీకు చెందిన పది సంవత్సరాల వయస్సు గల బాబు క్రాంతికుమార్ తలసేమియా వ్యాధితో బాధపడుతూ నీరజ హస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో బాబుకు రక్తపరిమాణం తగ్గిపోయి రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించారు. రక్తం కోసం గత మూడు రోజుల నుంచి వెతుకుతున్న కూడా దొరకకపోవడంతో మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి బాబును ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మాట్లాడు తూ .. ఈ బాబుకు 15 రోజులకు ఒకసారి రక్తాన్ని సమకూరుస్తున్న మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. ఈ ఏజెన్సీలో తలసేమియా, సికిల్‌సెల్ అనిమీయా వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని, కొన్నిసార్లు రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని, కావున యువత విద్యార్థులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని పునఃర్జన్మ ఇచ్చేది రక్తదానం మాత్రమేనని అన్నారు. ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ రక్తదానం చేయడం పట్ల పట్టణ ప్రముఖులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియా వేదికగా ప్రశంసల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురలి, సభ్యులు బూరం నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*చర్ల, ప్రభాతవార్త :*



అనారోగ్యంతో మరణించిన చర్ల మండలం గాందీనగర్ గ్రామానికి చెందిన కోడిరెక్కల బాబురావు కుటుంబసభ్యలకు అతడి బాల్యమిత్రులు ఆర్థిక సహాయం చేశారు. బాబురావు చర్లలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో 1986 వరకు విద్యనభ్యసించారు. ఇటీవల అతడు అనారోగ్యంతో మృతిచెందాడు. బాబురావు భార్య పద్మావతి సైతం చెందడంతో కుటుంబ కష్టాలు రెట్టంపయ్యాయి. విషయం తెలుసుకున్న బాబురావు బాల్యమిత్రుడు, సీనియర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జవ్వాది మురళీకృష్ణ తన తోటి మిత్రులకు తెలియజేశారు. మిత్రుల నుంచి రూ.30వేలు నగదును సేకరించారు. గురువారం గ్రామానికి వెళ్ళి బాబురావు సతీమణి పద్మావతి కుమార్తె కావ్యకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ .. మిత్రుడి కుటుంబ పరిస్థితులను తెలియజేయగా ప్రతి ఒక్కరూ స్పందించి ఆర్థిక సహాయం అందిచడం సంతోషకరన్నారు. గతంలో కూడా అనేకమార్లు మిత్రుల సహకారంతో చర్లలో చేసిన పలు కార్యక్రమాలను గుర్తు చేశారు. పద్మావతి మాట్లాడుతూ .. తన భర్త స్నేహితుల ఔదార్యం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీవీవీ సాగర్, గొండేల రమేష్, ముత్తారపు చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకుడు పటేల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్ళు పక్కా జిల్లాలకు మళ్ళించడం సరికాదు

*చర్ల, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం దగ్గర




మొదలైన సీతారామ ప్రాజెక్టు నీళ్లు మన భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏ ఒక్క మండలానికి ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించడం సరికాదని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం మండలాల సబ్ డివిజన్ నాయకురాలు బొర్ర సమ్మక్క, ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క పిలుపునిచ్చారు. గురువారం చర్ల మండలం కడివేరు గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్డాఉతూ .. సీతారామ ప్రాజెక్టు నీళ్ళు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రజల హక్కు అని, సామాజిక సూత్రాలను కూడా మరిచిపోయి చట్టబద్ధత హక్కులను కూడా మరిచిపోయి ఖమ్మం జిల్లా ముగ్గురు మంత్రులు నీళ్ళను పక్క జిల్లాలకు తరలించి ఇక్కడ ఏజెన్సీ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. తక్షణమే గోదావరి నీళ్ళను భద్రాద్రికొత్తగూడెం జిల్లాతో పాటు ఏజెన్సీ ప్రాంతాలకు అందించాలని, ఏజెన్సీలో ఉన్న భూములను సస్యశ్యామలం చేయాలని ఇక్కడున్నటువంటి ప్రజలను రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు. అలాగే టేకులపల్లిలో రోళ్ళపాడు రిజర్వాయర్ కడితే ఈ జిల్లాతో పాటు పక్క జిల్లాలకు కూడా ఉపయోగం జరుగుతుందని, ఆ క్రమంలో రోళ్లపాడు రిజర్వాయర్‌ను నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో కల్లూరు భవాని, రమణ, జాన్సీ, సీతక్క, రాజమ్మ, శ్రీదేవి, ఆదిలక్ష్మి, సత్తమ్మ, మంగక్క, గంగమ్మ, తులసి, ముత్యాలక్క తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డీఎల్‌పీవో

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలంలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం డీఎల్‌పీవో విస్తృతంగా పర్యటించి పంచాయతీ అధికారులు, సిబ్బంది చేపడుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. పర్యవేక్షణలో భాగంగా కొయ్యూరు, చర్ల, గంపెనగూడెం గ్రామాలను పర్యటించారు. ఈ గ్రామంలో నిల్వ ఉన్న నీటిని గుర్తించి గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం



చేయించారు. డీఎల్‌పీవో వెంట ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అవగాహన ఉండాలి - కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్




*చంద్రుగొండ, జూలై 11 - ప్రభాతవార్త:*
నూతనంగా తీసుకొచ్చిన చట్టాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ అన్నారు. మండల కేంద్రమైన చంద్రుగొండలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో



నూతన చట్టాలపై గురువారం స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కొత్త చట్టాలతో బాధితులకు సత్వర న్యాయం అందుతుందని అన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే అఘాయిత్యాల్లో సమాచారం అందించే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. విద్యార్థినులపై జరిగే లైంగిక దాడి అంశాలు కొన్ని బయటకు రావని, విద్యార్థినుల మానసిక స్థితిని బట్టి ఉపాధ్యాయులు కనిపెట్టాలన్నారు. నేరం చేయడమే కాదు, నేరం చూసి చెప్పకపోయినా నేరమన్నారు. ఈ సమావేశంలో జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై మాచినేని రవి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బదిలీ

*కొత్తగూడెం, జూలై 11 - ప్రభాతవార్త:*
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ లక్ష్మణ్‌రావును బదిలీ చేస్తూ సెక్రటరీ టూ గవర్నమెంట్ క్రిష్టియానా జెడ్ చోంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ స్థానం నుంచి ఆయన వెంటనే రిలీవ్ కావాలని, హైదరాబాద్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ ఆఫ్ ఎస్‌పీఎంగా చేరాలని సూచించారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష



*కొత్తగూడెం అర్బన్, జూలై 11 - ప్రభాతవార్త:*
సింగరేణిలోని బొగ్గు బావులను వేలం వేయకుండా సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూధన్‌రావు చిన్ని, జే.శ్రీనివాస్, వెంకట్‌రెడ్డిలు గురువారం తమ మద్దతు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ కుట్రలను తిప్పికొట్టేందుకు అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు.

## బిసి కార్పోరేషన్ చైర్మన్ శ్రీకాంత్‌ను సన్మానించిన పోటోళ్ల

*బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త*
తెలంగాణ రాష్ట్ర బిసి కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

## అంగన్‌వాడీ పట్ల వివక్ష చూపిస్తున్న ప్రభుత్వం



*కొత్తగూడెం అర్బన్, జూలై 11 - ప్రభాతవార్త:*
అంగన్‌వాడీ ఉద్యోగులకు మెరుగైన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించి పదవీ విరమణఅయిన వారిని గౌరవ ప్రదంగా ఇంటికి పంపించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు నందిపాటి రమేష్ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆరో రోజుకు చేరుకున్న సందర్భంగా రిలే దీక్షలకు ఆమన మద్దతు తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న అంగన్వఆడీలను బలవంతంగా ఇంటికి పంపడం అన్యాయం అన్నారు. ఎన్నో నిర్భంధాలతో నిరంకుశంగా వ్యవహరించిన కేసీఆర్ ప్రభ్వాన్ని ఇంఇకి సాగనంపి ఎన్నో ఆశలతో గెలిపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అంగన్‌వాడీలు కన్నీళ్లతో ఇంటికి వెళ్లడం శోచనీయమని అన్నారు. గత ఆరు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట రిలే దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు బి.రమేష్, జి.పద్మ, సత్య, దారావత్, సారమ్మ, రాజమ్మ, విజయలక్ష్మి, ఉషారాణి, సమ్మక్క, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## నేడు న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ




*కొత్తగూడెం లీగల్, జూలై 11 - ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన హెల్‌నత కార్డులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ చేతుల మీదుగా న్యాయవాదులకు శుక్రవారం ఆయన అందజేస్తారని బార్ అసోసియేషన్ అద్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అన్నారు. గురువారం బార్ అసోసియేషన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హెల్‌నత కార్డులు రూ.2 లక్షల వరకు ఉపయోగించుకోవచ్చుని, డెంటల్, డెలివరీ కాస్మోటిక్స్‌కు హెల్‌నత ఉపయోగపడదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 తర్వాత కూడా నమోదైన న్యాయవాదులకు కూడా తక్షణమే హెల్త్ కార్డులు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తూ హెల్త్ కార్డులు రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాధిక్ పాషా, రవికుమార్, ప్రవీన్‌కుమార్, ప్రతిభలు పాల్గొన్నారు.

## ప్లకార్డులతో న్యాయవాదుల నిరసన



*కొత్తగూడెం లీగల్, జూలై 11 - ప్రభాతవార్త:*
బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో సిద్దిపేటలోని న్యాయవాది రవికుమార్‌పై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన తెలిపారు. గురువారం కోర్టు ఆవరణలో నిరసన తెలిపి బాధితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాజుల రాంమూర్తి, మనుబోతుల సత్యనారాయణ, షేక్ మహ్మద్ ఖాసీం, చిరంజీవిరావు, సింగు ఉపేందర్, అరికెల రవికుమార్, మారపాక రమేష్, కాసాని రమేష్, లక్ష్మీ, సరిత, ఉమా, బర్ల రాజశేఖర్, నాగేశ్వరరావు, విజయకుమార్, పాండురంగా విఠల్, యాసా యుగంధర్ నాయుడు, శ్రీధర్, వేముల మధుకర్, రామకృష్ణ, అంకుష్‌పాషాలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సింగరేణి సర్వే విభాగంలోబదిలీలు

*కొత్తగూడెం సింగరేణి, జూలై11 - ప్రభాతవార్త:*
– సింగరేణి సర్వే విభాగంలో పలు ఉద్యోగులను బదలీ చేస్తు ఉత్తర్వులు జారీ అయ్యాయి. బదలీ అయిన ఉద్యోగులు ఈనెల20లోగా ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతం నుంచి రిలీవ్ కావాలన్నారు. ఏవైనా సందేహాలుంటే జీఎం(సర్వే), కార్పోరేట్‌ను సంప్రదించాలన్నారు.

– ఎండీనజీరుద్దీన్ సీనియర్‌సర్వే అధికార ప్రస్తుతస్థానం ఆర్‌కేపీ, ఓసీ ఎంఎంఆర్, బదలీ అయిన స్థానం కేకే.5ఇంక్లైన్ ఎంఎంఆర్.

– పి.రాజశేఖర్ సర్వే అధికారి ప్రస్తుతస్థానం కేహెచ్‌జీఆర్, ఓసీ, బీపీఏ బదలీ అయిన స్థానం జీఎం.ఎంఎన్‌జీ

– పి.ప్రభాకర్ సర్వే అధికారి ప్రస్తుతస్థానం ఆర్‌కేపీ 1ఏ, ఇంక్లైన్, ఎంఎంఆర్, బదలీ అయిన స్థానం కేఎస్‌పీటీ మైన్, ఎంఎంఆర్.

– డీ.ఓంప్రకాశ్ ప్రస్తుతస్థానం పీకేఓసీ, ఎంఎన్‌జీ, బదలీస్థానం ఓబైఓ ఏఎస్‌వో, కేజీఎం

## వివాదంలో వైద్యకళాశాల కాంట్రాక్టు ఉద్యోగాలు

*కొత్తగూడెం కలెక్టరేట్, జూలై11 - ప్రభాతవార్త:*
వైద్యకళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీ ప్రక్రీయ వివాదంగా మారింది. కొత్తగూడెం వైద్యకళాశాలలో 155 ఒప్పంద ఉద్యోగాల భర్తీకి జిల్లా ఉపాధి కల్పనాధికారి నోటిఫికేషన్‌కు జారీ చేశారు. ఈ నియమాకాలకు 5వేల మంది అభ్యర్థులు దరఖాస్తులను సమర్పించారు. ఈ నియామకాలను ఎంప్లాయిమెంట్ అధికారి చేయరాదని, ఏజెన్సీలతోనే నియామకాలను చేపట్టాలంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ క్రమంలో నోటిఫికేషన్, నియామాకాల ప్రక్రీయకు సంబంధించిన వివరాలను హైకోర్టుకు సమర్పించినట్లు జిల్లా ఉపాధికల్పనాధికారి విజేత గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నియామక ప్రక్రీయ ఆలస్యమవుతున్న క్రమంలో కొందరు దళారులు నిరుద్యోగులను ఏమార్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారి మాటలను నమ్మి మోసపోవద్దని మెరిట్, నిబంధనల ఆధారంగా ఉద్యోగాలను భర్తీ ఉంటుందన్నారు. మోసగించే ప్రయత్నాలు చేస్తున్న వారిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఉపాధి అధికారి ఓ ప్రకటనలో తెలిపారు.

## సింగరేణి ఆస్పత్రుల్లో బదిలీలు

*కొత్తగూడెం సింగరేణి, జూలై11 - ప్రభాతవార్త:*
– సింగరేణి ఆస్పత్రుల్లో స్పెషలిస్టులు, మెడికల్ అధికారులను బదలీ చేస్తు బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ అయ్యాయి. బదలీ అయిన వైద్యులు ఈనెల 20లోగా ప్రస్తుతం పనిచేస్తున్న ప్రాంతం నుంచి రిలీవ్ కావాలన్నారు. ఏవైనా సందేహాలుంటే కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ముఖ్యవైద్యాధికారిని సంప్రదించాలన్నారు.

– డా.అంబికా డీవైసీఎంవో (సెప్షలిస్టు) ప్రస్తుతస్థానం ఏరియా హాస్పిటల్, ఆర్‌జీ–1, బదలీస్థానం ఏరియా హాస్పిటల్, బీపీఏ

– డా.లలిత డీవైఎంఎస్ (స్పెషలిస్టు) ప్రస్తుతస్థానం ఏరియా హాస్పిటల్, బీపీఏ బదలీస్థానం మెయిన్ హాస్పిటల్ కొత్తగూడెం

– డా.జీవీ.నరసింహారావు (జీడీఎంవో) ప్రస్తుత స్థానం మెయిన్ హాస్పిటల్ కొత్తగూడెం బదలీస్థానం ఏరియా హాస్పిటల్ ఇల్లెందు

– డా.గౌతమి(జీడీఎంవో) ప్రస్తుత స్థానం సెక్టార్3, డిస్పెన్సరీ ఆర్‌జీ2 ఏరియా, బదలీస్థానం ఏరియా హాస్పిటల్ ఆర్‌జీ1

–డా.జేఏ.రవికుమార్ (జీడీఎంవో) ప్రస్తుత స్థానం ఏరియా హాస్పిటల్, ఎంఎన్‌జీ, బదలీస్థానం మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం

–డా.బీఎస్‌కే.సులోచన బెనర్జి (జీడీఎంవో) ప్రస్తుత స్థానం ఏరియా హాస్పిటల్, ఎంఎన్‌జీ, బదలీస్థానం కేకే.డిస్పెన్సరీ ఎంఎంఆర్.

– డా. శైలజ (జీడీఎంవో) ప్రస్తుత స్థానం కేకే.1, డిస్పెన్సరీ, ఎంఎంఆర్. బదలీస్థానం సెక్టార్3, డిస్పెన్సరీ ఆర్‌జీ2 ఏరియా

– డా.జిత్‌రాం (జీడీఎంవో) ప్రస్తుత స్థానం రుద్రంపూర్ డిస్పెన్సరీ కొత్తగూడెం, బదలీస్థానం మెయిన్ హాస్పిటల్, కొత్తగూడెం

– డా.ఆర్.శ్రీకాంత్ (బయోకెమిస్టు) ప్రస్తుత స్థానం ఏరియా హాస్పిటల్, ఆర్‌కేపీ, ఎంఎంఆర్. బదలీస్థానం ఏరియా హాస్పిటల్, ఆర్‌జీ1

# రేపు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ పర్యటన

## - వివరాలు వెల్లడించిన బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**పాల్వంచ, జూలై 11 - ప్రభాతవార్త:** జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఈ నెల 13వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నట్లు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. పాల్వంచలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటి సారిగా జిల్లాలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 13వ తేదీ ఉదయం సారపాక ఐటీసీ, బీపీఎల్ కర్మాగారాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడతారని, అనంతరం గిరిజన సంఘాలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుంటారని అన్నారు. అనంతరం 12 గంటలకు పాల్వంచలోని నవభారత్ కర్మాగారాన్ని సందర్శించి అక్కడ అధికారులతో చర్చిస్తారని అన్నారు. అనంతరం స్థానిక గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకుంటారని అన్నారు. అదే విధంగా సాయంత్రం 3 గంటలకు జెన్కో సందర్శన, సాయంత్రం 5 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీవో, జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం ఉంటుందని అన్నారు. అనంతరం ఏడు గంటలకు పాల్వంచ మున్సిపల్ రోడ్‌లో ఉన్న గణేష్‌సాయి కన్వెన్షన్ హాల్‌లో గిరిజన సంఘాలు, అభిమానులచే అభినందన, సన్మాన సభ ఏర్పాటు చేయడమైందని అన్నారు. పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, రేపాక రమేష్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకుడు భూక్యా రవి నాయక్, అలువాల సందీప్, గంగపురి దుర్గాప్రసాద్, గంధం నాగేంద్ర ప్రసాద్, ఎస్సీ మోర్చా టౌన్ ప్రెసిడెంట్ కల్లోజు నాగరాజు, బట్టి శివ, తాటికొండ కల్యాణ్, అవినాష్‌లు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## శ్రీచైతన్య పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్



**పాల్వంచ టౌన్, జూలై 11 - ప్రభాతవార్త:** పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల



మొక్కలను తెచ్చి పాటశాలలో నాటారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపైన ఉన్నదని స్వచ్ఛమైన ప్రాణవాయువు కోసం మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి స్వర్ణలత, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్వాలను అభినందించిన ఖమ్మం కలెక్టర్



**పాల్వంచ, జూలై 11 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్‌గా నియమితులైన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివసారావును ఖమ్మం కలెక్టర్ ముజముల్ ఖాన్ అభినందించారు. నూతనంగానియమితులైన ఆయనకు కలెక్టరేట్‌లో శాలువ కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీసీవో ఖుర్షీద్, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ కే.సందీప్, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానంపై అంగన్‌వాడీలకు శిక్షణ



**ములకలపల్లి, జూలై 11 ప్రభాతవార్త:** జాతీయ నూతన విద్యా విధానంపై మండలంలోని అంగన్‌వాడీ టీచర్‌లకు జరుగుతున్న శిక్షణ తరగతులు గురువారంతో ముగిసాయి. మండలంలోని జగన్నాధపురం, పొగళ్ళపల్లి రెండు సెక్టార్‌ల అంగన్‌వాడీ టీచర్‌లకు జగన్నాధపురం రైతువేదికలో జాతీయ నూతన విద్యా విధానం, కరిక్యులంపై ట్రైనీలు వరలక్ష్మి ఆధ్వర్యంలో శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వి జ్యోతి మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న నూతన విద్యా విధానపు అంశాలను ప్రి స్కూల్ విద్యార్థులకు అమలు చేసి వారిని సంసిద్ధులను చేయాలని అన్నారు. చిన్నారులను ఆకర్షించే రీతిలో విద్యా బోధన జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆర్ నాగమణి, అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ రాష్ట్ర స్థాయి తరగతులను జయప్రదం చేయండి

**ములకలపల్లి, జూలై 11 ప్రభాతవార్త:** జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోనే అత్యధికంగా యువ సంపద కలిగిన దేశం భారతదేశం కాని యువశక్తిని పాలకులు సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు. మద్యం, డ్రగ్స్ తదితర మత్తులో ఉండేలా యువతను నిర్వీర్యం చేస్తున్నారని దీనికి తోడు కులమతాల మంటలో యువతే సమిధిలై పోతున్నారన్నారు. యువతను సక్రమార్గంలో నడపాల్సిన పాలకులే దీనికి ఆజ్యం పోస్తున్నారని ఈ పోడకు చెక్ పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈక్రమంలో ఖమ్మం జిల్లా మధిరలో జరుగు పివైఎల్ విద్య, వైజ్ఞానిక తరగతులకు యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## ముగిసిన మొదటి విడత టీజీ ఈఏపీ సెట్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 11 - ప్రభాతవార్త:** స్థానిక కొత్తగూడెంలోని రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో నిర్వహించిన మొదటి విడత టీజీ ఈఏపీసెట్ 2024 గురువారంతో ముగిసింది. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నాగముని నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థుళకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 6వ తేదీన 450 మంది, 7వ తేదీన 474 మంది, 8వ తేదీన 482 మంది 9వ తేదీన 404 మంది, 10వ తేదీన 279 మంది, 11వ తేదీన 240 మంది విద్యార్థులు పాల్గొని తమ సర్టిఫికెట్లను పరిశీలన చేయించుకన్నారు. మొత్తం 2329 మంది విద్యార్థులు తమ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయించుకున్నట్లు చెప్పారు. ఈ నెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సీట్ అలాట్‌మెంట్, 19 నుంచి 23వ తేదీ వరకు ట్యూషన్ ఫీజ్ పేమెంట్ చేసుకోవాలని అన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా 'పలివెల' నియామకం

**కొత్తగూడెం టౌన్, జూలై 11 - ప్రభాతవార్త:** జిల్లాలోని కొత్తగూడెం కోర్టులలో సీనియర్ సివిల్ జడ్జిల అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పలివెల గణేష్‌బాబును నియమించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులు అందాయి. ఆరు నెలల పాటు ప్రభుత్వం రెగ్యులన్ నియామకం జరిగే వరకు నియమితులయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్, ఐఅండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.



# ఎస్ఐని సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు

**ములకలపల్లి, జూలై 11 ప్రభాతవార్త:** ములకలపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా విధులు చేపట్టిన ఎస్ఐ రాజశేఖర్‌ను మండల బిఆర్ఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక స్టేషన్‌లో ఎస్ఐను కలుసుకున్న వారు శాలువాతో



సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుష్పాల చంద్రరావు, బండి కొమరయ్య, పుష్పాల హనుమంతరావు, పుష్పాల సాయి, గుంటూరు కృష్ణ, ఐతం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాల అమలు కోసం ఉద్యమిద్దాం

### మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి

*మధిరరూరల్, జులై 11, (ప్రభాతవార్త):*

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం మనందరం ఉద్యమిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం మధిరలోని కామ్రేడ్ ధర్మన్న కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు, కొత్త పింఛన్లు, ఇండ్లు, ఇళ్లస్థలాలు తదితర అనేక సమస్యల పరిష్కారం కోసం పేద ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూస్తున్నారని వారికి తక్షణమే వాటిని మంజూరు చేయాలని కోరుతూ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈనెల 22న తహసీల్దార్ కార్యాలయాలు, 29న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నా, ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లరేషన్‌కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటిస్థలం, గృహనిర్మాణానికి రూ.పదిలక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్




చేశారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దానం ప్రకారం పింఛన్లు ఇవ్వాలని, రైతాంగ రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని, పంటల బీమా పథకం జులై, ఆగస్టు నెలల్లోనే అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవ సాగుదారులందరికి రైతు భరోసా అందాలని, 20ఎకరాల్లోపు ఉన్న వారిని ఎంపిక చేసి పదెకరాల వరకు రైతు భరోసా అందించాలని, కౌలురైతుల గుర్తింపుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అసంఘటిత, కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలు అమలుచేయాలని, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పీవైఎల్ జిల్లా కార్యదర్శి ఎస్‌వీ.రాకేష్, సీపీఐఎంఎల్ మాస్‌లైన్, పీవైఎల్ నాయకులు కె.అర్జున్‌రావు, యలదండి బాబు, మందా సురేష్, షేక్.మదార్ పాల్గొన్నారు.




**మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ**

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలు



*ఎర్రుపాలెం, జులై 11, (ప్రభాతవార్త) :*

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బనిగండ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డా॥ సాకేత్‌రెడ్డి ఆధ్వర్యంలో వద్య సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది ఆధ్వర్యంలో సంయక్తంగా అవగాహన సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా॥ శశిపూర్ణ, కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణారెడ్డి, హెడ్ సిస్టర్ పుష్పలత, సీహెచ్‌వో కాంతమ్మ, పీహెచ్‌ఎన్ రాణి, సూపర్‌వైజర్ కె వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు అశోక్, వెంకటేశ్వర్‌రెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ కుటుంబాన్ని పరామర్శించిన గోపాల్‌రెడ్డి



*కామేపల్లి, జులై 11 (ప్రభాతవార్త):*

కామేపల్లి పంచాయితీ పరిధిలోని కొత్రతండాలో మాజీ సర్పంచ్ అజ్మీర అర్జున్ తల్లి ద్వాలి మృతి చెందటంతో ఆమె మృతదేహం పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావ్‌సింగ్, ముక్తి సాంబశివరావు, కామేపల్లి మాజీ సర్పంచులు అజ్మీర రాందాస్ నాయక్, కొర్రద్వాలి, కొర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహ్మద్ తదితరులు కూడా అర్జున్ కుటుంబాన్ని పరామర్శించారు.ద్వాలి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రైతుల భూ సమస్యలను పరిష్కరించాలి

*బోనకల్, జులై 11, (ప్రభాతవార్త)*

బోనకల్ మండలంలోని రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలోని సిపిఐ మండల కార్యవర్గ సమావేశం ఆకెన పవన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రామాజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించిన తర్వాత తెలంగాణలో గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం భూములకు సంబంధించి ధరణి అనే కొత్త విధానం తీసుకొచ్చిందన్నారు. ఈ విధానంలో నాటి నుంచి నేటి వరకు అనేక మంది రైతుల ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం మారినా భూసమస్యలు మాత్రం తీరలేదన్నారు. సిపిఐ మండల సమితిగా తాము అన్ని



గ్రామాల్లోని భూ సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే 70 శాతం భూ సమస్య పరిష్కారం కాలేదంటే సమస్య ఎంత జఠిలంగా ఉందో అర్థమవుతుందన్నారు. ధరణి సమస్యతో పాటు వివిధ గ్రామాల్లో రైతులకు మధ్య, రైతులకు ప్రభుత్వానికి మధ్య, రైతులకు ఇరిగేషన్ అధికారుల మధ్య చెరువుల విషయంలో ఎన్నో సమస్యలు ఉన్నాయన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ఈ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో అన్ని సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలని ఈనెల 15న సిపిఐ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ధరణి విషయంలో వివిధ సమస్యలతో బాధ పడుతున్న రైతులు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ ధరానలో సిపిఐ నాయకులు, శాఖ కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్‌రావు, సిపిఐ నాయకులు పారుపల్లి నర్సింహారావు, ఏనుగు రవికుమార్, బుర్రి నాగేశ్వరరావు, ఏలూరి పూర్ణచంద్, బొద్దుపల్లి వెంకటేశ్వర్లు, బెజవాడ నరేష్, యంగల పెద్ద రమేష్, బోళ్ల ప్రసాదరావు, మరీదు ఈశ్వరమ్మ, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎండీసీ, ఎస్ఐయూ పరిరక్షణకు తోడ్పాటును అందించాలి

### - కేంద్ర మంత్రులను కలిసిన వినోద్‌రావు

*కొత్తగూడెం, జులై 11 - (ప్రభాతవార్త):*

ఎన్ఎండీసీ, ఎస్ఐయూ పరిరక్షణ సమితి పాల్వంచ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ రాష్ట్రం ఖమ్మం బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు హైదరాబాద్‌లో ఉక్కుశాఖా మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌శర్మ, హెచ్‌డీ కుమారస్వామి, స్టీల్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ మినిస్టర్‌ను కలిశారు. పాల్వంచ స్పాంజ్ ఐరన్ యూనిట్ గురించి వినతి పత్రం అందించారు. ప్పూపు సిల్ సంస్థలో 500 మంది ప్రత్యక్ష ఉద్యోగులు, పరోక్షంగా 5 వేల మంది కార్మికులు



గతంలో జీవనోపాధి పొందడం వల్ల ఎస్ఐఎల్ తమ ఆదాయాలను కోల్పోయిందని అన్నారు. దేశీయ పరిశ్రమ, దాని దిగుమతిపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని, ఈ సమస్యలపై వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ బాలు నాయక్, శీలం



విద్యాసాగర్, భద్రంలు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత -వైద్యులు

*పినపాక, జులై 11, (ప్రభాతవార్త)*

దేశంలో జనాభా తగ్గి ఆర్థిక వ్యవస్థ మెరుగుపడి ప్రపంచ దేశాలలో భారత దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే జనాభా నియంత్రణ అత్యవసరమని ఇలాంటి నేపథ్యంలో జనాభా నియంత్రణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డు వరకు ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యురాలు దుర్గాభవాని మాట్లాడుతూ అధిక జనాభా దేశ



ప్రగతికి అవరోధమని, దేశం అభివృద్ధి చెందాలన్నా కుటుంబం అభివృద్ధి చెందాలన్నా జనాభా నియంత్రణ జరగాలన్నారు. జనాభా పెరుగుదల వలన కలిగిన నష్టాలపై అవగాహన పెంచుకోవాల్సిందిగా ప్రజలకు తెలిపారు. జనాభా పెరుగుదల రేటు 1.7 నుంచి 1 శాతానికి తీసుకు రావడానికి పౌరులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ గారూ.. ఈ డ్రెయిన్ పనులు చూడండి

**అధికశాతం కోడ్ చేశారు**

**కాంక్రీట్‌కి వాటర్ క్యూరింగే లేదు**

**చేశామంటూ బుకాయింపు**

**నీళ్ళు పోయలేదని ఫిర్యాదు వచ్చిందన్న డిఈఈ**

**కొన్నిచోట్ల నాసిరకం పునాది**

**రింగ్‌రోడ్‌లో చిరువ్యాపారులపై ఆర్అండ్‌బి దౌర్జన్యం**

**సూపర్ ఎలివేషన్ పేరుతో పేదల పొట్టలు కొడతారా**

**50 అడుగుల పరిధిలో ఎవరికీ అభ్యంతరం లేదు**



లోతు లేకుండా పైపైనే డ్రైన్ పునాదికి పోసిన కాంక్రీట్

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఖమ్మం-రాజమండ్రి జాతీయ రహదారిపై ఇరువైపులా డ్రెయిన్ నిర్మాణానికోసమని రూ.2.5 కోట్ల మంజూరు తెచ్చారు. ఏం కారణం చూపారో తెలియదు గానీ, సాంకేతిక అంచనాలకన్నా ఈ 3 కిలోమీటర్ల నిడివికి 5శాతం అధికంగా కోడ్‌చేసి మరీ ఓ కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. ఈ అదనపు అంచనాల వ్యవహారాలపై మరో టాపిక్‌లో ఆసక్తికర విషయాలు వెల్లడించడం జరుగుతుంది. ప్రస్తుతానికి దాన్నిపక్కన పెడితే., సీనియర్ నాయకులు జూపల్లి.రమేష్ కృషిమేరకు ఎంఎల్ఏ జారె.ఆదినారాయణ ఈ పనుల మంజూరు తెప్పించారు. పేరాయగూడెం పంచాయతీ కార్యాలయం నుంచి రింగ్ రోడ్‌వైపు రహదారికిరువైపులా డ్రెయినేజ్ కాంక్రీట్ పనులు మొదలయ్యాయి. సంతోషింపదగ్గ విషయమే అందులో సందేహం లేదు. పైగా పైన పేర్కొన్న ఇద్దరికీ ధన్యవాదాలూ చెప్పాల్సిందే. ఐతే ఈ పనులు ఆదిలోనే వివాదాలు సృష్టిస్తున్నాయి. కాంక్రీట్ పోర్షన్ కి మూడుపూట్లా వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉండగా, ఆర్అండ్‌బి దాన్ని గాలికొదిలేసింది. ఎలాగూ వర్షాకాలమే కదా., మళ్ళీ మన డబ్బు దండగెందుకనుకున్నారో ఏమో., అసలీ విషయాన్నే పట్టించుకున్నట్టు లేదు. పాపం వాళ్ల అంచనాలు తారుమారై మూడు రోజులుగా అశ్వారా వుపేటలో చుక్క వర్షం లేదు. కాంక్రీట్ గోడలు నీళ్ళకోసం అల్ల అల్లల్లాడుతున్నాయి. దీన్ని జాతీయ రహదారిమీద వెళ్ళేవాళ్ళంతా గమనిం చకుండా ఉంటారా., కనిపెట్టిన అనేకమంది దీనిపై పిర్యాదు చేశారు. ఓ కిందిస్థాయి ఉద్యోగిని ఇదేంటని ప్రశ్నిస్తే అడ్డంగా బొంకారు. అబ్బే లేదు పుష్కలంగా మూడుపూట్లా వాటరింగ్ చేస్తున్నామంటూ నమ్మబలికే ప్రయత్నం చేశారు. మరి క్యూరింగ్ చేసేప్పుడు విధిగా జిపిఎస్ తో కూడిన ఫొటోలు తీశారా అని నిలదీస్తే నీళ్ళునమిలారు. తేదీ-సమయం అన్నీ ఆ ఫొటోలో వస్తాయి., అలా వస్తే బండారం బయటపడుతుంది కదా. అందుకని తేలుకుట్టిన దొంగలా మాట మార్చారు. రెండు రోజుల తరువాత ఇదిగో ఈరోజున అంటే గురువారం నాడు ఆ కం క్రీట్ గోడల ముఖాన కాస్త నీళ్ళు చిలకరించారు. రెండు రోజుల తరువాత క్యూరింగ్ చేసినా ఒకటే చేయకున్నా ఒకటే. మధ్య మధ్యలో ఓ అధికారి స్పాట్‌కి వచ్చి పనుల పర్యవేక్షణ పేరిట షోచేసి వెళితే తత్తిమా ఇంజనీర్లందరూ గ్యాంగ్‌మెన్‌లే అనే ఆరోపణలు అధికార కాంగ్రెస్ నుంచే వినిపిస్తున్నాయి. దీనికితోడు ఇద్దరు కార్యకర్తలు అంతా తామై ఈ పనుల్లో పెత్తనాలు వెలగబెడుతున్నారనేది మరో ప్రధాన విమర్శ. మరి వీళ్ళు సబ్‌కాంట్రాక్టర్లా., ప్రధాన కాంట్రాక్టర్‌కి సాంకేతిక సలహా దారులా అనేది తెలియాల్సి ఉన్నది. సిసి రహదారుల విషయంలో కూడా ఆమధ్యన ఇదే తంతు. వాటి నాణ్యతలపై కూడా త్వరలో అనేక విషయాలు వెలుగులోకి రానున్నాయి.

### నాసిరకం పునాది

గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మొదలైన డ్రెయిన్ పనులు ఓ వందమీటర్లు రింగ్‌రోడ్ వైపుకి వచ్చాక అక్కడ ఎర్త్ లెవెల్స్ బాగా పైకి ఉన్నాయి.

ఆ ప్రదేశంలో అతి తక్కువ మందంతో పునాది (బేస్) కాంక్రీట్ పోశారు. పైగా ఈ ప్రాంతపు సాయల్ బాగా లూజ్‌గా ఉంటుంది. దీంతో అక్కడ వీళ్ళు తీసుకున్న బేస్‌మెంట్ ఎక్కువ కాలం నిలబడే పరిస్థితి కనిపించలేదు. దీనిపై ఓ పత్రికా ప్రతినిధి(వార్తకాదు) కింది స్థాయి ఉద్యోగి వద్ద ప్రస్తావించగా, అవును నిజమే ఇది పటిష్ఠమైంది కాదు., "ఎప్పుడైనా కుంగవచ్చు" అని సమాధానం చెప్పారు. మరి అలాంటప్పుడు మీరు ఎందుకు అనుమతిస్తున్నారు., పనులు ఆపాలి కదా., పటిష్ఠమైన "లెవెల్స్" తీసుకోవాలి కదా., ఇది పదికాలాల పాటు ఉండాల్సిన పనులైనప్పుడు ఈ నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తే., తీసేసి మళ్ళీ వేస్తామని చెప్పడం ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. రూ.2.50కోట్ల నిధులతో నిర్మించే ఈ పనుల పట్ల ప్రభుత్వ శాఖకు ఎంత నిర్లక్ష్యం.

**దీనిపై అశ్వారావుపేట ఆర్అండ్‌బి డిఈఈ శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా, డ్రెయిన్ కాంక్రీట్ గోడలపై వాటర్ క్యూరింగ్ చేయడంలేదని తనకూ కంప్లయింట్ వచ్చిందన్నారు.**

**వాటర్ క్యూరింగ్‌పై ఫిర్యాదులు అందాయి : డిఇఇ**

**ఈవిషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం కూడదని ఆదేశించానని, ఐతే వాటరింగ్ చేసేప్పుడు "జిపిఎస్ ఫొటోలు వీడియోలు" తప్పనిసరిగా సమర్పించాలని ఆయన వివరించారు.**

### చిరు వ్యాపారులపై దాష్టీకం

పనుల నాణ్యత విషయం ఇలా ఉంటే రింగ్ రోడ్ సెంటర్‌లో చిరువ్యాపారులపై ఓ ఉద్యోగి దౌర్జన్యానికి దిగుతున్నట్లు బాధితులు గగ్గోలు పెడుతున్నారు. పాత ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగాను..అలానే మసీదు హైస్కూల్ ఆనుకుని ఉన్న ప్రదేశంలో కొబ్బరి బొండాలు, పాన్‌డబ్బాలు, పెట్టుకుని చాలా కాలంగా బతుకుతున్నారు. రోడ్‌సెంటర్ నుంచి రెండు వైపులా 50 అడుగుల మేర ఇప్పుడు డ్రెయిన్ తీస్తున్నారు. ఈ కొలత అనివార్యం. ఐతే 50 అడుగుల కొలత దాటి తాత్కాలికంగా వ్యాపారాలు చేసుకున్న వారిమీద.., గవర్నర్‌లా ఫీలవుతున్న ఆ ఉద్యోగి తెంపరి తనం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపనలు మిన్నంటుతున్నాయి. "సూపర్ ఎలివేషన్ కోసం మీరంతా ఖాళీ చేసేయాలంటూ" సార్ హుకుం జారీ చేస్తున్నారు. దీనిపై అధికార కాంగ్రెస్‌లోనే నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అసలితనెవరు పొరులను బెదిరించడానికని పెదవి విరుస్తున్నారు. ఈవిధంగా పేదవాళ్ళని ఇబ్బంది పెట్టి వాళ్లందరినీ ఎంఎల్ఏ కి వ్యతిరేకం చేయడానికి ఇదొక కుట్ర అంటూ సణుగుళ్ళు కూడా మొదలయ్యాయి. ఇలాంటి వారిని ఇక్కడే దశాబ్దాల తరబడి బదిలీలు లేకుండా ఉంచుకుంటే భవిష్యత్తులో అధికార కాంగ్రెస్ వర్తమానం చూడదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# జర్నలిస్టులపై దాడి చేసిన సిఐని సస్పెండ్ చేయాలి





**నగరంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన**

**పోలీస్ కమిషనర్‌కు వినతి పత్రం**


**క్రైం ఖమ్మం, జులై 11, ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో మూల స్థంబాలైన జర్నలిస్టులపై పోలీసుల దాడులు నశించాలని కోరుతూ గురువారం ఖమ్మంనగరంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. జర్నలిస్టులపై ఓయూలో దాడి చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ను తక్షణమే విధుల నుంచి తప్పించి సస్పెండ్ చేయాలని జర్నలిస్ట్ సంఘాలు డిమాండ్ చేశారు. ఓయులో వీడియో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులపై పోలీసులు అతిగా ప్రవర్తించారని తీవ్రంగా ఖండించారు. పోలీసులు దాడి చేయడం సిగ్గుచేటని వివిధ సంఘాల నాయకులు బాద్యులు తప్పుపట్టారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం శోచనీయమన్నారు. ఒక వైపు ప్రజాపాల ప్రభుత్వం అని చెబుతూ మరోవైపు పోలీసుల వైఖరి అందుకు విరుద్ధంగా ఉందని ఇలాంటి చర్యల పట్ల పాలకులు కూడా స్పందించాలని ప్రదర్శనలో పాల్గొన్న జర్నలిస్టు సంఘాలు నినాదాలు చేశారు. ప్రదర్శన అనంతరం జిల్లా పోలీస్ కమీషనరేట్ కార్యాలయానికి వెళ్లి అక్కడ పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ లిఖితపూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు. దాడి ఘటనపై కమీషనర్ జర్నలిస్టు సంఘాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని జర్నలిస్ట్ సంఘాలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు,

జిల్లా రాష్ట్ర నాయకులు ఖదీర్ వెంకట్రావు, సాగర్, నాగేందర్‌రెడ్డి, మురళి, మహేందర్, శ్రీధర్, రవికిరణ్, రాకేష్, మొహనుద్దీన్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, టియుడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి రజనీకాంత్, భాస్కర్, ఉపేందర్, శ్రీధర్‌శర్మ, రమేష్, ఎం.ఉపేందర్, జగదీష్, జానీ, శ్రీను, వీడియోగ్రాఫర్‌లు గణేష్, వినయ్, శరత్, హరి శంకర్, నరేష్, సుధాకర్, శ్రీను, సతీష్, కొండల్, ఉపేందర్, మహేష్, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం, జులై 11, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని ప్రభుత్వ, బిసి, ఎస్సీ హాస్టళ్లను అదనపు కలెక్టర్ మదుసూదన్ నాయక్ ఆకస్మిక తనిఖీలు చేశారు. గురువారం ఆయన పలు హాస్టళ్లను తనిఖీ చేశారు. వంటగది, వంట సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం బోజనం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రతను పాటించాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా, శానిటేషన్ బాగుండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఇష్టంతో చదవాలని, ఎంచుకున్న లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. అదనపు కలెక్టర్ కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్టాతులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాల కల్పన చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని తెలిపారు. విద్యార్థుల హాజరు, యూనిఫామ్ అందరికి అందిందా అడిగి తెలుసుకున్నారు.

# కలెక్టరేట్ ఎదుట బీజేపీ ఆందోళన

### రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్

ఖమ్మం, జులై 11, ప్రభాతవార్త: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సబ్ కమిటీలు అభిప్రాయాల పేరుతో కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ద్రోహానికి పాల్పడుతున్నదని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా బిజేపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలు రెండు లక్షల రూపాపాయల వ్యవసాయ రుణమాఫీ ఖరీఫ్ రబి కలుపుకొని రైతుభరోసా కింద ఎకరానికి 15వేల రూపాయలు, కౌలు రైతులకు 15వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12వేల రూపాయలు సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన రైతు సత్యాగ్రహంలో పాల్గొన్న శ్రీధర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 200రోజులు గడుస్తున్న రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 40రోజులు గడుస్తున్న రైతుభరోసా కింద పెట్టుబడి సహాయం ఇవ్వకుండా ఈ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చా, జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంగల సత్యనారాయణ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, కన్వీనర్ మేక సంతోష్‌రెడ్డి, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, మధిర అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గుత్తా వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వల్లభనేని పుల్లయ్య, సీతారాములు, కార్యవర్గ సభ్యుడు ఎల్లారావు గౌడ్, ప్రసాద్, మల్లారెడ్డి, నాయకులు సుధాకర్, వెంకటేశ్వర్లు, గోపి, వెంకట్, రామకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.






ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## వర ప్రధాత షిరిడి మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం

ఖమ్మం కల్చరల్, జులై 11, ప్రభాతవార్త: నగరంలోని గాంధీ చౌక్‌లోని వర ప్రదాత షిరిడి సాయి మందిరంలో గురు వారం నుండి గురు పౌర్ణమి ఉత్స వాలు ఘనంగా ప్రార ంభిం చారు. ఆల యాన్ని పూ లమాలలతో అలం కరించి ప్రత్యేక పూజలు చేశారు. మంగళతోరణ దారుణ, శ్రీసాయునాధుని సుప్రభాతం, కాకడహారతి యాగ సంకల్పం, ఆలయ ప్రదిక్షణ, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహావచనం, ఋత్విక్వరునలు, దీక్షాధారణ, పంచగవ్యరాధన, అఖండ దీపారాధన, ప్రధాన కలశస్థాపన, యోగిని, వాస్తుక్షేత్రపాలక నవగ్రహ, నక్షత్ర సర్వతోభద్ర మంటప, ఆరాధన, ముత్య ంగ్రహణం, అగ్నిమధనము, అగ్నిప్రతిష్టాపన, అంకురారోపణ, సర్వదేవత ఆహ్వనము, బలిహరణ, ధుని పూజలను భక్తి శ్రద్దలతో నిర్వ హించారు. శ్రీ షిరిడి సాయినాధునిక పంచసూక్త పంచామృతాభిషేకం షిరిడి సంస్థాన్ మాజీ అర్చకులు, 35ఏళ్ల నుండి షిరిడి బాబా వారికి మంగళస్నానం చేయించిన పూజారి కేశవ్ ధర్మాధికారిచే సాయిమాల దీక్షాధారణ శ్రీలక్ష్మి గణపతి హోమం జరిపారు. పూర్ణాహుతి పల్లకి సేవ కన్నుల పండుగగా రాత్రి సాయి హారతులు, నీరాజన మంత్రపుష్పము, చతుర్వేస్వస్తి, పవళింపు సేవా కార్యక్రమాలు ఆశేష భక్తుల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ డాక్టర్ వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి కోశాధికారి కురువల్ల వెంకట జగన్ మోహన్‌రావు, ప్రసాద్, సూర్యనారాయణ, కుసుమ శ్రీనివాస్, బుడిగం రమేష్, శ్రీను, ఇంద్రగంటి కిరణ్ అయ్యగారు పాల్గొన్నారు.



## జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా యడ్లపల్లి సంతోష్ కొనసాగాలి

### జిల్లా కాంగ్రెస్ పెద్దలందరు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి

కార్పొరేషన్, జులై 11, ప్రభాతవార్త: నగరంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఖమ్మం యువజన కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు లభించే విధంగా కార్యచరణ గురించి చర్చించారు. ఇందులో భాగంగా గత 10 సంవత్సరాల కాలంలో జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులుగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా అనేక పోరాటాలు చేశారు. ఇప్పుడు అధికారంలోకి పార్టీ వచ్చాక జిల్లా అధ్యక్ష పదవి వేరే వారికి చేజిక్కించుకుంటే గత 10 సంవత్సరాలుగా జిల్లా వ్యాప్తంగా కష్టపడి పనిచేసిన వారికి అన్యాయం జరిగిందని ఎవరు కష్టం ఎంటో తెలిసిన యడ్లపల్లి సంతోష్‌గారే మరలా జిల్లా అధ్యక్షులు కావాలని అప్పుడు ప్రతిపక్షంలో పార్టీ కోసం పనిచేసిన మాకు న్యాయం జరుగు తుందని అందరూ ఏకగ్రీవంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీ చేయాలని అందుకు జిల్లా కాంగ్రెస్ పెద్దలు అందరూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, పాలేరు, మధిర, వైరా అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్, బొల్లం మహేష్‌యాదవ్, తూమాటి నవీన్‌రెడ్డి, పమ్మి అశోక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు బెజ్జం బాల గంగాధర్, బండి పవన్, బిచ్చాల అన్వేష్, అంబటి ఈశ్వర్ ,కాలపోగుబాలు, నెల్లూరి ఉపేందర్, జిల్లా కార్యదర్శి బట్టు జగదీష్, సత్తుపల్లి అసెంబ్లీ ఉపాధ్యక్షులు రాధా కృష్ణ, వైరా అసెంబ్లీ ఉపాధ్యక్షులు దారవత్ వినోద్, ఖమ్మం రూరల్ మం డల అధ్యక్షులు కోటి రమణ, నెలకొండపల్లి మండల అధ్యక్షులు మార్తి కోటేశ్వరరావు, కారేపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ హర్షనాయక్, ఏన్కూర్ మండల అధ్యక్షులు భూక్యరవి, సత్తుపల్లి మండల అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్, పెనుబల్లి మండల అధ్యక్షులు పాకలపాటి సతీష్, బోనకల్ మండల అధ్యక్షులు భూక్య భద్రు, ముదిగొండ మండల కోఆర్డినేటర్ కూరపాటి ప్రవీణ్, రామకృష్ణ, షేక్‌బాబా, సయ్యద్ ఆసిఫ్ పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా రామయ్య కల్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్స వమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్స వమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగు తున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్ను లారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మ యత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ





### అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి పరిశీలన

కార్పొరేషన్, జులై 11, ప్రభాతవార్త: జంతువుల జనన నియంత్రణ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అసిస్టెంట్ కమిషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి గురువారం సందర్శించారు. అక్కడ ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. రోజుకు ఎన్ని కుక్కలను సర్జరీ చేస్తున్నారు, ఎన్ని కుక్కలు వస్తాయి, కుక్కలను ఎలా పట్టుకుంటున్నారు, పట్టుకునే వారు ఎవరు అనే విషయాలను అక్కడ ఉన్న డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కుక్కలను డివిజన్ వారిగా పట్టుకుంటున్నారా, ఎలా పట్టుకుంటున్నారే అనే సంబంధిత సమాచారాన్ని అక్కడ ఉన్న అధికారిని అడిగి తెలుసుకున్నారు. పట్టుకొచ్చిన వాటికి సర్జరి చేసిన తర్వాత వాటిని ఏమి చేస్తున్నారనే విషయం తెలుసుకున్నారు. అనంతరం ఎఫ్‌ఎస్‌టిపిని ఆకస్మిక తనిఖీ చేసి ఎఫ్‌ఎస్‌టిపిలో రోజు ఎన్ని ట్యాంకర్లు వస్తున్నాయి అనే విషయాలను అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. అటెండెన్స్, రిజిస్టర్ మెయింటెనెన్స్ చేస్తున్నారో లేదా ఎంతమంది వర్కర్స్ పనిచేస్తున్నారు. ట్యాంకర్ వచ్చేది నోట్ చేసుకుంటున్నారా లేదా టెస్టింగ్ చేస్తున్నారా అనే విషయాలను తెలుసుకున్నారు.

అయితే దారిలో ఉన్నటువంటి అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లి అక్కడ ఎంత మంది పిల్లలు ఉన్నారు, పిల్లలకు ఏమేమి ఆహార పదార్థాలుపెడుతున్నారు అనేది పరిశీలించారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అక్కడ ఉన్న సిబ్బందిని అడిగారు. పక్కనే ఉన్న అసిస్టెంట్ కమిషనర్ వారికి కావాల్సిన వసతులను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :: సిద్దిపేటలో న్యాయవాదిపై ఏఎస్సై అమానుషంగా దాడి చేసిన గాయపరివారని, వెంటనే సదరు పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జేఎఫ్‌సీఎం మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించి కోర్టు ఎదుట నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెకి చైతన్య, జనరల్ సెక్రటరి పూసాల శ్రీనివాసాచారి, సీనియర్ న్యాయవాది, జాయింట్ సెక్రటరి విద్యాధారి, గ్రంథాలయ కార్యదర్శి పేరాల వెంకటేశ్వర్లు, మాజీ ఏజీపీలు గొడవర్తి నాగరాజు, పడిసిరి శ్రీనివాసరావు, రావి రాంమోహన్‌రావు, కాపుల ప్రకాష్, బండారు రమేష్, అరుణశ్రీ, తాతా లలిత, భాసం శారద, ఉప్పు గౌతమ్, దాట్ల సంధ్య, మాలవి, విజ్జగిరి రవితేజ, రాంబాబు పాల్గొన్నారు.






## యాంత్రిక శక్తి కలిస్తేనే లక్ష్య సాధన

**మణుగూరు ఏరియాలో భారీ క్రేన్**

**ప్రారంభించిన జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*

మ్యాన్ పవర్‌తోపాటు యాంత్రిక శక్తి కలిస్తేనే లక్ష్య సాధన సులువవుతుందని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం ఏరియాలోని పీకేఓసీ-2 నందు 40 టన్నుల భారీ క్రేన్‌ను ప్రారంభించి మాట్లాడారు. యాజమాన్యం భారీ క్రేన్ కేటాయించడం అధనపు శక్తి చేకూరినట్లని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా నియమనిబంధనలు పాటించి సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. యంత్రాలలో లోపాలను ముందస్తుగా పసిగట్టి సత్వరమే మరమ్మత్తులు చేయించుకోవాలన్నారు. ప్రతి రోజు పూర్తి పని గంటలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు వెంకటరమణ, శ్రీనివాసచారి, కె.వెంకట్రావ్, మధన్‌నాయక్, రాంబాబు, కృష్ణమూర్తి, సురేష్, శ్రీనివాస్, రాజశేఖర్, సతీష్, యూనియన్ల నాయకులు వై.రాంగోపాల్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియాలో పర్యటించిన జీఎం(రెస్క్యూ అండ్ ఎక్స్‌ప్లోరేషన్) శ్రీనివాసరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం జీఎం(రెస్క్యూ అండ్ ఎక్స్‌ప్లోరేషన్) శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా ఎస్ఎంఎస్ ప్లాంట్ సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఏరియాలో ఎస్ఎంఎస్ ప్లాంట్ నిర్వహిస్తున్న తీరు, పదార్థాలు నిల్వ చేసే ప్రదేశాలు, పనుల్లో తీసుకుంటున్న రక్షణ చర్యలు, ఆయా గనులకు సరఫరా చేసే ట్రాక్ వాహనాలు తదితర అంశాలపై చర్చించారు. తొలిసారి జీఎంగా బాధ్యతలు చేపట్టి ఏరియాకు విచ్చేసిన సందర్భంగా శ్రీనివాసరెడ్డి ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు.

## మానసిక వేధించే సర్క్యులర్‌ను రద్దు చేయాలి

**మణుగూరు ఏరియాకు అఖిల పక్ష కార్మిక నేతల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం ఇటీవల జారీ చేసిన మానసికంగా కార్మికులను వేధించే పసుపు, ఎరుపు కార్డు సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ గురువారం మణుగూరు ఏరియా అఖిల పక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు వై.రాంగోపాల్, ఎస్.గట్టయ్య, కొడిపెల్లి శ్రీలత, భూక్య కిషన్, ఎం.సుమన్, నాసర్‌పాషా, మేకల ఈశ్వర్, ప్రవీన్‌బాబు, ఎ.మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ బ్లాక్‌ల వేలం ఆపాలి

**మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ దీక్షలు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



కోల్ బ్లాక్‌ల వేలం ఆపాల ని తెలంగాణలోని కోల్ బ్లాక్‌లన్నిం టిని సింగరేణికి కేటాయిం చాలని డిమాండ్ చేస్తూ సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ ఏఐటీయూసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఏరియాలో నిరసన నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12న కోల్ బ్లాక్‌ల వేలం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక జీఎం కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు ఏరియాలోని కార్మికవర్గం అంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, అబ్దుల్ సుబానీ, శ్రీనివాస్, సుదీప్, రవి, ప్రవీన్, నెమాన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు, ఎరుపు కార్డు ఉత్తర్వులు రద్దు చేయాలి

**మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్**

**బ్రాంచి వైస్ ప్రసిడెంట్ కొడిపెల్లి శ్రీలత**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



సింగరేణి సంస్థ యాజమాన్యం జారీ చేసిన పసుపు, ఎరుపు కార్డుల ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలని మణుగూరు ఏరియా హెచ్ఎంఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ కొడిపెల్లి శ్రీలత అన్నారు. ఆమె గురువారం పీవీ కాలనీ యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే కార్మికులను బాధ్యులను చేసే వారిని మానసికంగా వేధించే సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు. యాజమాన్యం జారీ చేసిన సర్క్యులర్‌తో కార్మికులు విధి నిర్వహణలో తీవ్ర భయబ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు.

## విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

**మణుగూరు ఎస్టీ బాయ్స్ హాస్టల్ ప్రహరికి**

**ప్రతిపాదనలు తయారు చేయాలి**

**పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి హాస్టల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ చుట్టూ ప్రహరి నిర్మాణం పూర్తి చేయాలని కోరడంతో ఎంత మేరకు నిధులు అవసరం అవుతాయో వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి అందజేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చదువు పట్ల నిర్లక్ష్యంగా ఉందవద్దని, లక్ష్యంతో చదువుకోవాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధులు తీసుకువస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, బల్లెం సురేష్, పాతూరి వెంకన్న, కూచిపూడి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*




మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు ప్రజా భవన్‌లో గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు మండలానికి చెందిన పి.మానస, పి.రాధ, ఎ.తేజస్వి, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఎం.నారాయణలకు సుమారు రూ.2లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వంచ రాములు, కూచిపూడి బాబు, పాతూరి వెంకన్న, సాంబ, బల్లెం సురేష్, గాండ్ల సురేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించాలి

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెలి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం పీవీ కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయం జయశంకర్‌సార్ భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. సింగరేణి సంస్థ యాజమాన్యం పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యంలో క్వార్టర్స్ కౌన్సిలింగ్ నిలిపివేయడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరిగి వెంటనే కౌన్సిలింగ్ నిర్వహించి కార్మికులకు అందజేయాలన్నారు. ఎక్కువ మంది కార్మికులు అద్దె ఇండ్లలో ఉంటూ ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఏరియాలో క్వార్టర్స్ కౌన్సిలింగ్ ఆలస్యం చేస్తే కార్మికుల పక్షాన ఆందోళనలు చేస్తామని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

*అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.*



ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ అన్నారు. మొండికుంట ప్రాథమిక పాఠశాలలో గురువారం బదిలీపై వెళ్ళిన ఉపాధ్యా యినీలకు ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభవిష్యత్తు నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే వుందని విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎవరు ఏ స్థాయికి ఎదిగినా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను మరిచి పోవద్దని తెలిపారు.పాఠశాలలో సుదీర్ఘ కాలంపాటు పనిచేసి విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ నేర్పి బదిలీపై వెళ్ళిన ప్రధానోపాధ్యాయురాలు కనకలక్ష్మి ఉపాధ్యాయినీలు మాలతి అనితను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కందాల ఈశ్వర్ మాజీసర్పంచ్ మర్రి మల్లారెడ్డి గ్రామపెద్దలు బండారు రవీందర్‌రెడ్డి పులసాని రాంరెడ్డి ముస్కు శ్రీనివాసరెడ్డి సురకంటి ప్రభాకర్‌రెడ్డి పినికేసి సుధాకర్‌రెడ్డి అంగన్‌వాడీ టీచర్లు ఎఎన్ఎంలు ఆశావర్కర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారామపురంలో వన మహోత్సవం

*అశ్వాపురం,జులై11,ప్రభాతవార్త.*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారామపురం పంచాయతీలో వనమహో త్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీఓ గంటా వరప్రసాద్ ఆధ్వర్యంలో సీతారామపురంలోని ఖాళీ ప్రదేశంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముత్తినేని సుజాత మాజీ ఉపసర్పంచ్ కందుల వెంకన్న ఎంపీఓ భూక్యా శ్రీనివాస్ ఉపాధి హామీ ఇసి విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి వేణు ప్రియ వలబోజు మురళీకృష్ణ గ్రామస్తులు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ఖమ్మం జిల్లా మంత్రులు దృష్టి పెట్టాలి

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ -రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్-మహిళలకు వైద్యం, ఉపాధి అవకాశాలు ఇవ్వాలి

### ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్.కె.బేగం, భాగం అజిత-డివైఎఫ్ఐ వన్‌టౌన్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై విస్తృతంగా యూత్ సర్వే

*కార్పొరేషన్, జులై 11, ప్రభాతవార్త:*

డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అన్ని జిల్లాలు మండల కేంద్రాల్లో గ్రామ కమిటీలు సర్వేలు నిర్వహించే భాగంలో స్థానిక ఖమ్మం టౌన్ ముస్తాఫనగర్ శాంతినగర్ ఏరియాలో డివైఎఫ్ఐ వన్‌టౌన్ కమిటి ఆధ్వర్యంలో విస్తృతంగా స్థానిక సమస్యలపై యూత్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో పలు అంశాలు తెరమీదికి వచ్చాయి. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథిగా హాజరైనటువంటి డివైఎఫ్ఐ జిల్లా సెక్రటరీ షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ స్థానిక సర్వే అనేక అంశాలు యువతి యువకుల సమస్యలను స్వీకరించడం జరిగింది. స్థానిక సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఎన్నో అసమానతలు గురవుతున్న ప్రాంతంగా కనబడ్డది అని తెలియజేశారు. కావున తక్షణమే ఖమ్మం జిల్లా మంత్రి వర్గ శాఖలు మిగతా అధికారులు గ్రామాలు డివిజన్ వారిగా పర్యటించి దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని చెప్పడం అదే విధంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కూరపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ యువతీ, యువకులు



ఉద్యోగాలు లేక సరైన పని విధానం లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు. కావున తక్షణమే రాష్ట్రంలో ఉన్న ఖాళీలకు సంబంధించిన ఉద్యోగాలు ప్రభుత్వం భర్తీ చేయాల్సిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. అలాగే అఖిల భారత మహిళా సంఘం సీనియర్ జిల్లా నాయకురాలు ఎస్‌కె బేగం, అజిత్‌గార్లు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సరైన వైద్యం అందగా ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ఇప్పుడు ఉన్నటువంటి గవర్నమెంట్ చేపట్టాలి. లేనిపక్షంలో మహిళా సంఘంగా మేము ముందుకు రావాల్సి ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వన్‌టౌన్ అధ్యక్షులు రావులపాటి నాగరాజు, రెహమాన్, మహారాజ్ గౌస్‌పాషా, డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు ఉమ్మనేని రాంబాబు, దాసరి నాగేశ్వరరావు, నాగుల్‌మీరా, సుందరయ్య, సత్తార్, చింటూ, చంటి తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# వేధింపుల కేసులో భర్తకు 10ఏళ్ల జైలు శిక్ష

## -తీర్పు వెలువరించిన మానుకోట జిల్లా కోర్టు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై11,ప్రభాతవార్త*

జిల్లాలోని డోర్నకల్ మండలం సుభాష్ స్ట్రీట్‌కు చెందిన గొల్లపల్లి ఆగ్నేష్ గోంషా బుజుక్షో అను వివాహిత తన భర్త గొల్లపల్లి ప్రవీణ్ వేదింపులకు గురిచేస్తున్న కారణంగా 2019లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోగా పుచ్చకాయల బేబి రాణి ఆశావర్కర్ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా గురువారం కేసు కోర్టుకు రాగా జిల్లా కోర్టు జడ్జి పి.చంద్రశేఖరప్రసాద్ గొల్లపల్లి ప్రవీణ్ అనే యువకునికి 10ఏళ్లు కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విదిస్తూ తీర్పు ఇచ్చారు.

# మున్సిపల్ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలి

*మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త*



మున్సిపల్ ఉద్యోగులకు బదిలీలు, పదోన్నతులు కల్పించాలని మున్సిపల్ ఎంప్లాయిస్ జిల్లా నాయకులు సింగు రమేష్, పుచ్చకాయల నాగరాజులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఉద్యోగులతో కలసి వరంగల్ రిజినల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ షాహిద్ మసూద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జివో నెంబర్ 80కి సంబందించి బదిలీలు, అర్హత కలిగిన ఉద్యోగులకు ఖమ్మం, వరంగల్ కార్పొరేషన్స్‌లో సాధారణ బదిలీలు, పదోన్నతులలో కూడా అవకాశం కల్పించాలని కోరారు. జూనియర్, సినియర్ అసిస్టెంట్ పదోన్నతులు ఇచ్చి వారి సీనియారిటికి నష్టం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్పందిచిన రీజినల్ డైరెక్టర్ అన్ని క్యాటగిరిలో బదిలీలు నిర్వహిస్తామన్నారు. బదిలీలో యూనియన్ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ప్రభాకర్, ఉపాధ్యక్షుడు బట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచట్టాలపై అవగాహన పెంచుకోవాలి

*మరిపెడ,జూలై11,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త చట్టాలపై ప్రజలు అవగాహన కల్పించుకోవాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.హాతిరాం అన్నారు. గురువారం మండలంలోని బుర్హాన్‌పురం శివారు వచ్చుతండాలో జిల్లా ఎస్పి ఆదేశానుసారం మరిపెడ ఎస్సై ఎస్.కె తాహెర్‌బాబా ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గ్రామాలతో పాటు మారుమూల తండాలలో బాల్యవివాహాలు ప్రోత్సహించొద్దన్నారు. బాల్యవివాహాలతో ఇటు పిల్లలకు, అటు తల్లిదండ్రులకు అనేక ఇబ్బందులతో పాటు ఆర్థికంగా, శారీరకంగా నష్టపోతారన్నారు. నేటి కాలంలో సైబర్ నేరాలు విపరీతంగా జరుగుతున్నందున వాటిపై అవగాహన కల్పించుకోవాలన్నారు. అదేవిధంగా నూతన చట్టాలపై అవగాహన పెంచుకున్నట్లైతే నేరాలకు ఎవరు పాల్పడరన్నారు. కొత్తచట్టాలు అతికఠినంగా ఉన్నాయని ఎంతటి వారినైనా తప్పుచేస్తే సహించేది లేదన్నారు. చట్టనికి లోబడి ప్రతి ఒక్కరు తమ జీవితాలను సంతోషంగా గడుపుకోవాలన్నారు. ఈ దాడుల్లో సెకండ్ ఎస్సై సంతోష్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వివాహితను ట్రాప్ చేసిన కానిస్టేబుల్

## ఆర్మీ రిజర్వ్డ్ కానిస్టేబుల్ నిర్వాహకం

## కమిషనర్‌ను ఆశ్రయించిన బాధితురాలు

## హావేలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

*క్రైం ఖమ్మం, జులై 11, ప్రభాతవార్త:*

ఓ వివాహితతో సాన్నిహిత్యమే ఆర్మి రిజర్వ్డ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాంబాబు ఆమె భర్తను చంపుతానని బెదిరిస్తూ దొరికిపోయాడు. బాధితురాలు ఖానాపురం హావేలి పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. ఖానాపురం హావేలి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్‌లో నివసిస్తున్న 20ఏళ్ల యువతిని ఖమ్మంలోని వైరా రోడ్డులోని మధురానగర్‌లో ఉంటున్న ఏఆర్ కానిస్టేబుల్ మహిళను ట్రాప్ చేశాడు. ఓ కేసు విషయంలో యువతితో తారసపడి చెల్లి వరస కలిపి దగ్గరయ్యాడు. తనకు ఉన్న పరిచయాలతో నీకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చే అవకాశంఉందని ఆమెను నమ్మించి ఓ ప్రైవేట్ సంస్థ వ్యాపారం పేరుతో బురిడి కొట్టించాడు. దీంతో అతని మోజులో భర్తను సైతం మట్టు పెట్టేందుకు ఆమె ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఆరు నెలలు క్రితం తనను వదిలేసి పిల్లలను తీసుకెళ్లిన భార్యను సైతం సదరు యువతితో కలిసి చంపాలని కానిస్టేబుల్ నిర్ణయించుకున్నట్లు పోలీసులకు ఆధారాలు జరపడంతో ఈ ఘటన కలకలం సృష్టించింది. దీనిపై సదరు యువతి భర్త జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌ను ఆశ్రయించి తనకు ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని ప్రాదేయపడింది. కమీషనర్ ఆదేశాల మేరకు ఖానాపురం హావేలి సిఐ ఆర్.భానుప్రకాష్ దర్యాప్తును ప్రారంభించారు. ఖమ్మంలో బాంబ్ డిస్పోజల్ విభాగంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాంబాబు వైఎస్ఆర్‌నగర్ కాలనీకి చెందిన వివాహితతో సాన్నిహిత్యం ఏర్పరచుకొని మీ భర్తను చంపుతానంటూ బెదిరింపులకు దిగాడు. ఈ విషయంలో భర్తపై దాడి చేయడంతో నిలదీసిన ఆమె ఫిర్యాదులను పురస్కరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇది ఇలా ఉండగా సదరు కానిస్టేబుల్ వల్ల తనకు పిల్లలకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ప్రాదేయపడింది. ఈ మేరకు కానిస్టేబుల్‌పై వివిధ సెక్షన్ల క్రింద కేసులను నమోదు చేశామని త్వరలో నోటిసులు జారిచేసే అవకాశం ఉందని తెలిపారు. వివాహితను ట్రాప్ చేసి భర్తను చంపుతానని బెదిరిస్తూ ప్రాణ భయంతో జిల్లా పోలీస్ కమీషనర్‌ను ఆశ్రయించిన మహిళా విషయంలో అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న పోలీసులు కానిస్టేబుల్ రాంబాబును సస్పెండ్ చేసే అవకాశం ఉందని తెలిసింది.

# నర్సరీ చట్టం నిబంధనలు పాటించాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు

*మహబూబాబాద్,జూలై11,ప్రభాతవార్త*

జిల్లాలో నర్సరీదారులు నర్సరీ చట్టం యొక్క నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.అభిమన్యుడు తెలిపారు. గురువారం ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతువేధిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో రైతులు మిర్చి, కూరగాయలు, ఉల్లి తదితర సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటలకు విత్తనం బదులుగా నారు మొక్కలను స్థానిక నర్సరీలో కొనుగోలు చేసి సాగు చేస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం కల్తీ నారును అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు తెచ్చేవిధంగా ఉద్యానశాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు క్రమబద్దీకరణ చట్టం 2017అమలు కొరకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే నర్సరీలో పెంచాలని సూచించారు. నర్సరీదారులు నర్సరీలను ఉద్యాన శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకొని నారును నర్సరీ చట్టం ప్రకారం పెంచాలన్నారు. గతేడాది జిల్లాలో 82నర్సరీలు అనుమ తులతో నిర్ణయించబడ్డాయని గతంలో నిర్వహించిన నర్సరీలు రెన్యూవల్ చేయించు కోవాలని, నూతనంగా నర్సరీలు ఏర్పాటు చేసుకున్న వారు అనుమతుల కోరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబందనలు అతిక్రమించిన నర్సరీదారులపై జివో నెం.8 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న నర్సరీ చట్టం గురించి వివరించారు.

# ఇట్టా అయితే సదువులు సాగేదెట్టా.?

అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:

నేటి బాలలే రేపటి పౌరులని రేపటి పౌరులే దిశా నిర్దేశకులని విద్యార్థులతో నినాదాలు పలికించిన ఉపాధ్యాయులు ఆ స్లోగన్‌లు ఇప్పుడు రూట్ మారాయి. ఇప్పుడు మాకు ఉపాధ్యాయులు కావాలి.. మాకు చదువులు కావాలి... అని చెప్పి రోడ్డెక్కే పరిస్థితి విద్యార్థులకు ఎదురౌతుంది. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకూ విద్యాభ్యాసం జరుగుతూ ఉంటది ప్రతీ





పాఠశాలకు వసతుల కోసం గ్రాంటు కేటాయించబడుతుంది కాని అసలు విద్యాభ్యాసం చేసే ఉపాధ్యాయులు లేక పోవడం శోచనీయమైన పరిస్థితి. ఉపాధ్యాయుల కొరత జిల్లా వ్యాప్తంగా ఉన్నప్పటికి ఇప్పుడిప్పుడే బయట పడుతున్న వాస్తవాలు పాఠశాలలకు తాళాలు విద్యార్థులు రోడ్డెక్కటాలు ఈ కరువును కళ్ళ మందు కనిపెట్టేలాగా చేస్తున్నాయి. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం అశ్వారావుపేట మండలంలో నారాయణపురం పాఠశాలలో గత ఏడాది 8 మంది ఉపాధ్యాయులు పని చేశారు. ఇప్పుడు కేవలం అదే పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. అందులో మళ్ళీ ఒక ఉపాధ్యాయుడు కాంప్లెక్స్ హెచ్‌ఎంగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంది. అలాంటి సమయంలో 115 మంది విద్యార్థులకు అదీ కూడా 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇద్దరు సేవలు అందించడమంటే ఎంత వరకు సాధ్యమో ప్రశ్నించుకోవాలని సదరు పాఠశాల ఉపాధ్యాయులు ఆవేదన వ్యక ్తం చేస్తున్నారు. అదే విధంగా నిన్న రోడ్డెక్కిన పాఠశాల అనగా గుమ్మడవల్లిలో కేవలం ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారు. ఇలాంటి విపత్కర పరిస్తితుల్లో ప్రధానోపాధ్యాయులు గాని, అరకొరగా ఉన్న ఒకరు, ఇద్దరు ఉపాధ్యాయులు గాని ఎవరికి పాఠాలు చెప్పాలి? ఎప్పుడు పాఠాలు చెప్పాలి? ఎలా చెప్పాలి? అనే సందిగ్ధంలో ప్రస్తుతానికి విద్యార్థులకు కాపలా కాస్తున్నారు. గుమ్మడవల్లి పాఠశాలలో గత ఏడాది 100శాతం ఉత్తీర్ణత 10వ తరగతి ఫలితాల్లో వచ్చాయి. ఈ ఏడాది ఉపాధ్యాయులు ప్రస్తుతానికి లేరు. ఫలితాలు ఎలా ఉంటాయో అర్థం కాని పరిస్థితి. ప్రజలు రోడ్డెక్కారంటే ప్రభుత్వ పాలనలో కీలకమైన అంశాలైన విద్య, వైద్యం విస్మరించారని చెప్పలేని పరిస్తితి చూస్తున్న పరిస్థితి. అధికారులంతా జిల్లా కార్యాలయాల్లో కూర్చొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న లేదా ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించకుండా వాట్సప్ గ్రూప్‌ల ద్వారా, మెసేజ్‌ల ద్వారా ఫోన్‌ల ద్వారా సమస్య



పరిష్కారమయ్యే స్థితి గనక ఇప్పుడు కొనసాగితే సమస్యను తీర్చలేని విద్యాశాఖ దానికి అనుసంధానంగా ఉన్న అధికారులు కనుమరుగయ్యే రోజులు కనుసన్నల్లో ఉంటాయి అని గుమ్మడవల్లి పాఠశాలలో తాళం వేసి తల్లిదండ్రులు చెబుతున్నారు. దీనిని బట్టి వ్యవస్థ మారాలా.. ఉద్యోగులు మారాలా.. విద్యార్థులు మారలా... గ్రామస్థులు మారాలా... సమాధానం చెప్పాల్సిన అవసరం గౌరవ జిల్లా విద్యాశాఖమీదే ఆధార పడి ఉంది.

# ఫ్లో బస్ ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన

## విద్యార్థులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

## -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్(ఫ్లో బస్) ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక





ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సారథ్యంలో హైదరాబాద్ నుండి అడోబ్ కంపెనీ వారి ఫ్లోబస్ కార్యక్రమాన్ని మండలంలో అన్ని పాఠశాలల, కళాశాలల విద్యార్థుల కోసం స్థానిక వికెడివి కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోబస్ ఫౌండర్ అండ్ సిఇఓ మధులాష్ బాబు మరియు బృందం సభ్యులు సైన్స్ అండ్ టెక్నాలజీ గురించి ఎంతో విలువైన సమాచారాన్ని విద్యార్థులు తెలిపి వారి బస్సులో ఉన్నటువంటి స్వంతంగా క్రియేట్ చేసిన ఇన్నోవేషన్స్‌తో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ భవిష్యత్‌లో ప్రతీ మనిషికి సైన్స్ అండ్ టెక్నాలజీ చాలా ముఖ్యమని ఇప్పటిలా ముందున్న రోజులు ఉండవని ప్రతీ దానికి సైన్స్ మీద ఆధారపడ వలసిందేనని అన్నారు. తన నియోజకవర్గానికి ఈ ఐదు సంవత్సరాలలో ఒక మంచి గుర్తింపు రావాలని తన నియోజకవర్గం నుండి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా




ఎమ్మెల్యే జారెను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, పలు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మంవారి గుడి నిర్మాణ పూజలు

అశ్వారావుపేట రూరల్, జూలై 11 ప్రభాతవార్త:

పట్టణ సమీప మారుతీనగర్ కాలనీ సమీపంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం గారి గుడి నిర్మాణంకు సంబంధించిన పూజా కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయంలో ఉదయం గుమ్మం ముహర్తం చేసి భక్తులు వచ్చి కొబ్బరి కాయలు కొట్టి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గుడి కమిటి పెద్దలు దివిలి కామేష్, గంటుముక్కల అప్పలరాజు, హేమల సత్యనారాయణ, కుందవరపు రమేష్, సోమాని రాజా రమేష్, చండ్రుబట్ల ఆంజనేయ చారి, లక్కోజు శ్రీను, ఈశ్వరా చారి తదితరులు పాల్గొన్నారు.






## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## భూదాన్ భూముల సమస్యలు పరిష్కరించండి.



దమ్మపేట రూరల్ ,జూలై 11 ప్రభాతవార్త :

మండల పరిదిలోని నాగుపల్లి గ్రామంలో గత కొన్నేళ్ళుగా రైతులు కొందరు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై అనేక మార్లు మండల తహశీల్దార్ కు గతంలో వినతి పత్రాలు ఇచ్చామని, ఐనా వాటి పరిష్కారం జరగలేదని ప్రస్తుత తహశీల్దార్ నరేష్ కు వినతి పత్రాన్ని గురువారం అందించారు. రికార్డులలో, పొజిషన్ లో ఎప్పటి నుండో సాగు చేస్తున్నప్పటికీ కొందరు గిరిజనేతర రైతులు తమ పై అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సంబందిత భూములను పరిశీలించి తక్షణమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన తహశీల్దార్ సంఘటనా ప్రాంతానికి సంబంధిత ఆర్ఐను పంపించి విచారణ చేపిస్తామని హామీ ఇచ్చారు. దానితో బాదితులు వెనుతిరిగారు.

## అశ్వారావుపేట ఎంఇఓగా కీసరి లక్ష్మి

అశ్వారావుపేట టౌన్, జూలై 11 ప్రభాతవార్త:



అశ్వారావుపేట మండల విద్యాశాఖ అధికారినిగా కీసరి లక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం ఇక్కడ ఎంఇఓగా పనిచేసిన పి కృష్ణయ్య ఇల్లందు ఎంఇఓగా బాధ్యతలు తీసుకోవడంతో అశ్వారావుపేట మండల విద్యాశాఖ బాధ్యతలను స్వీకరించాల్సిందిగా జిల్లా విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఆదేశాల మేరకు కీసరి లక్ష్మి స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. మండలంలో ఉన్న సమస్యలను జిల్లా దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కీసరి లక్ష్మికి పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంతాపం



దమ్మపేట, జూలై 11 ప్రభాతవార్త:

దమ్మపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్‌కు గురువారం నివాళి అర్పించారు. ఇటీవల ఆయన మరణించడంతో స్థానిక కోర్టులో న్యాయవాదులు ఎస్ఐ మరణాన్ని చింతిస్తూ ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారం సతీష్ కుమార్, ఉడతనేని శ్రీనివాసరావు, లక్కినేని నరేంద్రబాబు, మురళి, మోహన్, సంధ్య, అరుణ, సంజయ్, దర్గావళి, బాలరాజు, ఉదయ్, భవాని, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# వేతనాల కోసం పంచాయతీ సిబ్బంది నిరీక్షణ

### భారంగా మారిన పంచాయతీ నిర్వహణ నిరీక్షణ- పంచాయతీలకు నిధులు నిల్... విధులు ఫుల్...!





**కారేపలి, జూలై 11, ప్రభాతవార్త :**

గత కొన్ని నెలలుగా గ్రామ పంచాయితీ సిబ్బందికి సక్రమంగా నెలవారి వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. నెలవారీ వేతనాలు అందితేనే ఆ కుటుంబాలకు పోషణ వీలవుతుంద.ఇ ఇటు గ్రామ పంచాయితీ పనిని వదులుకోలేక అటు వేరే కూలీ పనులకు వెళ్ళక నేడు త్రిశంకు స్వర్గంలో మారింది. వవరాల్లోకి వెళితే సింగరేణి మండలంలో గ్రామ పంచాయితీలు రోజురోజుకూ ఆర్థిక భారంతో కూరుకుపోతున్నాయి. చేసిన పనులకు బిల్లులు మంజూరు కాక మాజీ సర్పంచ్‌లు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పుల పాలవగా మరోవైపు పంచాయితీలలో పనిచేసే కార్మికులకు, సిబ్బందికి కూడా వేతనాలు ఇవ్వలేని దుస్థితి ఎదురవుతోంది. పంచాయితీ అకౌంట్‌లలో నిధులు ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పంచాయితీల నిర్వమణ ఇబ్బందిగా మారుతోంది. పంచాయితీలకు నిదులు రాకపోయినా విధులు మాత్రం అధికంగా ఉన్నాయి. పంచాయితీల ర్యవేక్షణ చేస్తున్న పంచాయితీ కార్యదర్శులు పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. పంచాయితీ పనులు నిర్వహించాలంటే సిబ్బందికి వేతనాలు ఇవ్వాలి. పంచాయితీలలో నిదులు లేవు. తమ జీతాలతోనే కార్యదర్శులు సిబ్బందికి ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ప్రతినత్యం ప్రజలకు మంచినీటి సరఫరా పారిశుద్ధ్య, పనులు రహదారులపై చెత్తాచెదారం తొలగింపు వంటివి సిబ్బంది నిర్వహజంచాల్సి ఉంటుంది. 6నెలలుగా గ్రామ పంచాయితీ కార్మికులకు, సిబ్బందికి జీతాలు రాకపోవడంతో ఆందోళన బాట పడుతున్నారు. తమ జీతాలు వెంటనే చెల్లించాలంటూ ఇప్పటికే పలు చోట్ల కార్మికులు ఆందోళనకు దిగారు. సింగరేణి మండలలో 41గ్రామ పంచాయితీల పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు, వాటర్మెన్, ఎలక్ట్రిషియన్, ట్రాక్టర్ డ్రైవర్, కారోబార్లతో కలిసి 120 మందికి పైగా మల్టీపర్పస్ సిబ్బంది పనిచేస్తున్నారు. నెలకు రూ. 8,500లు చొప్పున వీరికి వేతనాలు చెల్లిస్తున్నట్లు పంచాయితీ సిబ్బంది పేర్కొంటున్నారు. గ్రామ పంచాయితీలకు జనాభా ప్రాతిపధికన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తున్నాయి. ఒక్కొక్కరికి రూ. 166చొప్పున ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నా ప్రస్తుతం రూ. 115 చొప్పున చెల్లిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల చేసే ఎస్ఎఫ్సీ నిదులు అధనంగా రావాల్సి ఉంది. వీటితో పాటు గ్రామ పంచాయితీలలో ఇంటి పన్ను, వృత్తి పన్ను, రిజిస్ట్రేషన్‌లు, వాహనాల పన్నులు వాటిల్లోకి కూడా వస్తోంది. ప్రస్తుతం నిధులు సకాలంలో రాకపోవడంతో గ్రామ పంచాయితీలో సిబ్బందికి వేతనాలు కూడా ఇవ్వని దుస్థితిలో ఉన్నాయి. నూతన ప్రభుత్వంలోనైనా సకాలంలో వేతనాలు అందుతాయని పంచాయితీ సిబ్బంది నిరీక్షిస్తున్నారు. నూతన ప్రభుత్వంలోనైనా వేతనాల సమస్య తీరుతుందనుకుంటే ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు సిబ్బంది తెలిపారు. ప్రభుత్వం పంచాయితీల మనుగడ కోసం పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేసి వేతనాల సమస్య తిరుస్తారని ఆశిద్దాం.

## తహశీల్దార్ కార్యాలయం ముందు విశ్రాంతి ఉద్యోగుల నిరసన



**వైరా,జులై11,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకు వైరా మండలశాఖ పక్షాన విశ్రాంతి ఉద్యోగులు గురువారం తహశీల్దార్ కార్యాలయం ముందు సమస్యలను పరిష్కరించాలని నిరసన తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యాన్ని అందించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను మంజూరు చేయాలని, పిఆర్‌సి నుంచి రిపోర్ట్ తెప్పించుకొని ఉత్తర్వులు ఇప్పించాలని, ఇతర సమస్యలుపరిష్కారం చేయాలంటూ వైరా తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ, టివి.కృష్ణయ్యసూరి, ఎన్.పెంటయ్య, షేక్ వలీజాన్, ఎం.వాసుదాసు, చల్లా కృష్ణారావు, అరుణ, సుబ్బయ్య, పిచ్చిరెడ్డి, పంతులు, పురుషోత్తంరావు, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విఆర్‌వోల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు వినతిపత్రం



**వైరా,జులై11,ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని విఆర్‌వోల సమస్యల సాధనకు తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవరనగ నిర్ణయాల్లో భాగంగా మొత్తం మూడంచెల కార్యచరణతో ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళుతున్నామని గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని అందరూ కలెక్టర్‌ను కలిసి మెమొరాండాలు సమర్పించి పూర్వ విఆర్‌వోలను రెవెన్యూ శాఖలకు తిరిగి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరామని అన్నారు. విఆర్‌వోలను తిరిగి రెవెన్యూశాఖలో తీసుకొని సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి, రెవెన్యూశాఖ మంత్రికి సిఫారస్ చేయాల్సిందిగా వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదులు, షేక్ బాషా, జి.అశోక్, వెంకటేశ్వర్లు, అనిత, పద్మ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ పాఠశాల సమస్యలు తీరవా..

**బీబీనగర్, జూలై 11 ప్రభాతవార్త**

కతెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ అన్నారు. గురువారం బీబీనగర్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించడంలో విఫలమైందన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వడ్డింపును ఆయన పరిశీలించారు. ప్రభుత ్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు.

నూతన ప్రభుత్వ పాఠశాలలపైన శ్రద్ధ వహించి ప్రభుత్వ విద్యను బలోపేతంకై పూనుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనం మరింత నాణ్యతతో పెట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. బస్సు సౌకర్యాలు లేక పేద విద్యార్థులు ఇబ్బందులకు గురౌతున్నారని, గ్రామాల నుంచి పట్టణాలకు, జిల్లా కేంద్రాలకు మెరుగైన ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, మండల అధ్యక్షులు లోకదాస్ పవన్, విద్యార్థులు తదితరులున్నారు.

## పరిసరాలను పరిశుభ్రతతోనే వ్యాధుల నియంత్రణ



**కారేపలి, జూలై 11, ప్రభాతవార్త :**

పరిసరాల పరిశుభ్రత పైనే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులను నియంత్రించవచ్చని పంచాయితీ కార్యదర్శి ఉమ గురువారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం తొడుదలగూడెం గ్రామంలో సైడ్ డ్రైన్లు శుభ్రం చేయడంతో పాటు చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ.... ప్రతి ఇంటిలో ఇంకుడు గుంట ఉంటే వర్షపు నీరు రహదారుల పైకి రాదని అన్నారు. ప్రధానంగా నిల్వ ఉన్న నీరులో డెంగ్యూ, దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి రోజు ఆ నీటిని తొలగించాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ఇంటి పరిసరాలలో పాత టైర్లలో, తాగి పారేసిన కొబ్బరి బొండాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కాచి వడబోసిన నీటనిఇ తాగాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల భారి నుండి తప్పించుకోవచ్చున్నారు. పరిసరాల పరిశుభ్రతకు గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగు పీఎంకేవై నమోదు ప్రక్రియ



**కారేపల్లి, జూలై 11, ప్రభాతవార్త :**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న పంటల నమోదుతో పాటు ప్రదానమంత్రి కిసాన్ యోజన ఆన్‌లైన్ ప్రక్రియ గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామాలలో గురువారం ఏఈవో ప్రమీల పీఎంకే నమోదు ప్రక్రియతో పాటు పంటల వివరాలను రైతుల వద్ద నుండి సేకరించారు. పోడు పట్టాలు పొందిన గిరిజన రైతులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకం లబ్ది పొందేందుకు వీలుగా వివరాలను సేకరిస్తూ నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన పంట వివరాలను తెలుసుకుంటూ గతంలో పీఎం కిసాన్ వర్తించని వారు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఏటా 3సార్లు నిధులు అందించే పీఎం కిసాన్ పథకానికి ఈ కేవైసీ చేసుకునే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. ఈ పంట నమోదు సమయంలో ఈకేవైసీనే ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రదానమంత్రి కిసాన్ సమ్మాన్ పతకం (పీఎం కిసాన్) ద్వారా భూమి కలిగిన ప్రతి రైతుకు ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అర్హులైన రైతులకు ఏటా 3 విడతలలో రూ. 2వేల చొప్పున 4నెలలకోసారి నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతులు పీఎం కిసాన్ కింద ఆర్థిక సాయం పొందాలంటే ఈ కేవైసీ చేసుకోవాల్సి ఉంటుంది. గ్రామ స్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో ఈ కేవైసీ ప్రక్రియ కొనసాగుతోంది. రైతులు భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబరు నమోదు చేయించాలన్నారు. ఆ పత్రాలన్నీ అందజేస్తే రిజిస్టర్ చేసి రైతుల వేలిముద్ర సేకరిస్తారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### కల్లూరు బాలికోన్నత పాఠశాలకు...వరాల జల్లు కురిపించిన

# తోపుదు బండి ఫౌండేషన్ అధినేత సాధిఖ్ అలీ





**కల్లూరు, జులై 11, ప్రభాతవార్త**

తోపుదు బండి ఫౌండేషన్ అధినేత సాధిఖ్ అలి కల్లూరు బాలికోన్నత పాఠశాలకు వరాల జల్లు కురిపించారు. పాఠశాల ఉపాధ్యాయుల వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల అభివృద్ధి కొరకు రూ. 5 లక్షలు ఈ విద్యా సంవత్సరం ఖర్చు చేయనున్నట్లు పేర్కొన్నారు. 2023-2024 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లోలన 9.8 జిపిఎస్ సాధించి బాసరలో ట్రిబుల్ ఐటిలో సీటు పొందిన ఎండి. సుమయ్య, ఎస్కె. సాధియాలకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి స్కాలర్‌షిప్‌కు ఎంపికైన శివనందిని, జే. సాత్వికాలకు రూ. 5 వేల నగదు చొప్పున ఇద్దరికి అందజేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు కాపీ రైటింగ్ కొరకు కాపీలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సైన్స్ ల్యాబ్ కొరకు కావాల్సిన పరికరాల మొత్తాన్ని సమకూరు స్తామని హామీ ఇచ్చారు. సోషల్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులకు అట్లాస్‌లను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలకు గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఇంటర్నెట్ బిల్లును చెల్లించనున్నట్లు తెలిపారు. విద్యార్థినీలకు దూరం నుండి వస్తున్నటువంటి వారికి సైకిళ్ళను అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినిలకు చదువులో ప్రతిభను ప్రదర్శించినటువంటి విద్యార్థినిలకు ప్రత్యేక బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 10వ తరగతిలో 10 జిపిఎ సాధించే విద్యార్థినిలకు రూ. 25 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే క్రమంలో ఉపాధ్యాయుల యొక్క కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. పద్మ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి వారాహి అమ్మవారి సన్నిధిలో నవరాత్రులు

**సత్తుపల్లి, జూలై 11, పభాతవార్త:**

సత్తుపల్లి మండలం, గంగారం గ్రామంలో విశ్వహరిహర పీఠం ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ నుండి వారాహి అమ్మవారి నవరాత్రులు నిర్వహించబడుతాయని పంచాగ కర్త, విశ్వహరిహర పీఠం వ్యవస్థాఫకులు పెద్దింటి సూర్యనారాయణ మూర్తి మరియు ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు, ట్రస్టు బోర్డు సభ్యులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం ఉదయం 9. గంటల నుండి శ్రీ వారాహి అమ్మవారి ప్రత్యేక కలశ స్థాపన, అభిషేకం, మండపార్చన,కుంకుమార్చన మరియు మూల మంత్రం, పూర్వక హోమం కార్యక్రమాలు నిర్వహించబడుతాయని ఆయన త తెలిజేశారు. ఈ నవరాత్రులలో శ్రీ వారాహి అమ్మవారి వాహనంతో పాటు శ్రీ రాజశ్యామల మరియు శ్రీ భగళముఖి అమ్మవారి యొక్క మూల మంత్రం హోమ కార్యక్రమాలు రాత్రి 9. గంటలకు వరకు నిర్వహించబడుతాయని తెలిపారు. మహా పూర్ణాహుతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందని తెలిపారు. అలాగే భక్తులకు అన్న ప్రసాద వితరణ కూడా ఉంటుందని తెలిపారు. పరిసర ప్రాంతాల భక్తులంతా ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని విశ్వహరిహర పీఠం వ్యవస్థాఫకులు పెద్దింటి సూర్యనారాయణ మూర్తి కోరారు. ప్రముఖ రాజకీయ నాయకులు మరియు అధికారులు,

## ట్రైబల్ కమిషన్ నెంబర్ హుస్సేన్ నాయక్ జిల్లాకు రాక

**ఖమ్మం, జులై 11, ప్రభాతవార్త:**



నేషనల్ ట్రైబల్ కమీషన్ నెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం ఉదయం ఖమ్మం జిల్లాకు చేరుకుని వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10గంటలకు ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. అనంతరం 11గంటలకు ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే అధికారిక కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2గంటలకు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్‌ను పరిశీలిస్తారు. 3గంటలకు ఖమ్మం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొంటారు. 4.30గంటలకు బోనకల్ మండలంలోని మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్‌లో పర్యటించి పరిశీలిస్తారు. అక్కడ నుండి నేరుగా భద్రాచలం చేరుకొని గిరిజన సమస్యలపైన గిరిజన ఉద్యోగుల సమస్యలపైన, ప్రజా సమస్యలపైన వినతిపత్రాలు స్వీకరించి పరిశీలిస్తారు.

## కల్లూరులో ఇంజనీర్స్ దినోత్సవ వేడుకలు



**కల్లూరు, జులై 11, ప్రభాతవార్త**

కల్లూరులోని పంచాయితీ రాజ్, ఎన్ఎస్పి సర్కిల్ కార్యాలయం, ఈఈ కార్యాలయంలలో ఇంజనీర్స్ దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఇంజనీర్లు మాట్లాడుతూ ఇంజనీర్లుగా ప్రజలకు సేవలందించడం మాకు ఎంతో అదృష్టం అని అన్నారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో సిబ్బంది, అధికారులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీనారాయణ, రాజా రత్నాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, పంచాయితీ రాజ్ డిఈ రాంబాబు, సాంబశివరావు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరులో ప్రపంచ జనాభా దినోత్సవం



**కల్లూరు, జులై 11, ప్రభాతవార్త**

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కల్లూరు, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారి, చెన్నూరు ప్రధాన రహదారిపై ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కుటుంబ నియంత్రణ పాటించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో పర్యవేక్షకులు వసంత, రామారావు, శ్రీకర్‌లతో పాటు, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పేద విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించిన ఉత్తమ ఉపాధ్యాయుడు సాయిరాం



**తల్లాడ, జులై 11, ప్రభాతవార్త**

పేద విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించిన ఉత్తమ ఉపాధ్యాయుడు ఆర్. సాయిరాం అని వక్తలు కొనియాడారు. మండల పరిధిలోని తెలగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 13 సంవత్సరాల 19 రోజుల పాటు ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వర్తించిన ఆర్. సాయిరాం బదిలీపై రఘునాథపాలెం మండలానికి వెళుతున్న సందర్భంగా గురువారం పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రూపు రేఖలు మార్చి, ఎందరో విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, పాఠశాల సహచర ఉపాధ్యాయులు అద్దంకి గోపాలకృష్ణ, వేమిరెడ్డి అచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు ముvvా మురళి, తేళ్ళూరి కృష్ణయ్య, పంచాయితీ కార్యదర్శి పడాల నరేందర్, అంగన్‌వాడీ టీచర్లు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## డిజిపి జితేందర్‌కు ఎస్‌పిఎఫ్ కమాండెంట్ అభినందనలు

**సత్తుపల్లి, జూలై 11, ప్రభాతవార్త:**



డీజీపిగా బాధ్యతలు స్వీకరించిన హోంసెక్రటరీ జితేందర్‌కు గురువారం స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర కమాండెంట్ నరుకుళ్ల త్రినాథ్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తుపల్లి సరిహద్దు ప్రాంతం దమ్మపేట మండలం, నాచారంలో విధులు నిర్వహిస్తున్న త్రినాథ్ పధోన్నతిపై ఇటీవల కమాండెంట్ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన గవర్నర్ ఓఎస్టీ జమలాపురం భవానీ శంకర్ అధ్యక్షతన గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇప్పటి వరకు హోం సెక్రటరీగా విధులు నిర్వహించిన జితేందర్ పధోన్నతిపై డిజిపి బాధ్యతలు స్వీకరించడంతో జితేందర్‌కు కమాండెంట్ త్రినాథ్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అటు పోలీస్ మరియు ఎస్పిఎఫ్ సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.

## టేకులతండా పాఠశాలలో వన మహోత్సవం
### విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్‌లు పంపిణీ



**కామేపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):**
కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కోలాహలంగా పండుగ వాతావరణంలో గురువారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో పచ్చని మొక్కలు



నాటారు. ప్రధానోపాధ్యాయురాలు వై. రాజేశ్వరి, ఉపాధ్యాయుడు సపవట్ కిషన్, సీఆర్పీ మోహన్‌లు రామ ఫలం మొక్కను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని కోరారు. పర్యావరణాన్ని పర్యవేక్షిద్దామని, పచ్చదనాన్ని పెంపొందించే విషయంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. తొలుత విద్యార్థులకు హెచ్ఎం రాజేశ్వరి, ఉపాధ్యాయుడు కిషన్‌లు పెన్నులు, పెన్సిల్‌లు, కలర్ పెన్సిల్‌లు, ఎరేజర్లు, చెక్‌మార్‌లను పంపిణీ చేశారు.

## దుగ్గి కృష్ణను పరామర్శించిన గోపాల్‌రెడ్డి




**కామేపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):**
సీపీఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం పరామర్శించారు. కృష్ణకు ఇటీవల గుండె ఆపరేషన్ జరగడంతో కామేపల్లిలోని సీపీఎం పార్టీ కార్యాలయానికి వెళ్ళి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యం కలిగి ఉండాలని కోరారు. త్వరితగతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, తాళ్ళగూడెం ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు కొర్ర రాములు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, షేక్ ఫత్తే మహ్మద్ కూడా కృష్ణను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని కోరారు. రాయల ఉపేందర్‌రావు, సత్యం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**కామేపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):**
గోవిందాల గ్రామానికి చెందిన గిరిజన వృద్ధుడు ఆంగోతు రాములు (70) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. రాములు గత కొంతకాలంగా మూత్రపిండాలు వ్యాధితో బాధపడుతున్నాడు. అట్టి బాధను, నొప్పిని తాళ్ళలేక జీవితం మీద విరక్తి చెంది పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు 108లో తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని భార్య మంగ్తి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ జడల రవి తెలిపారు. కాగా మృతునికి ఇరువురు కుమారులు కలరు.

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావును కలిసిన ధనియాకుల హనుమంతరావు



**కామేపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావును హైదరాబాదులో గురువారం కామేపల్లి మండలం కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కేవి చారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రీస్కూల్ పాఠ్యాంశాల బోధనపై
### అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు ప్రారంభం
#### పిల్లల అభివృద్ధి ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలి
#### సీడీపీఓ నారపరాజు దయామణి



**కామేపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):**
2024-25సంవత్సరానికి గాను అంగన్వాడీ కేంద్రాలలో నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా సవరించిన ప్రీ స్కూల్ పాఠ్యాంశాల బోధనపై కామేపల్లి మండలంలోని 39మంది అంగన్వాడీ టీచర్లకు ముచ్చర్ల రైతు వేదికలో 3రోజుల పాటు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ నారపరాజు దయామణి గురువారం ప్రారంభించారు. పిల్లల మెదడు అభివృద్ధి ప్రక్రియపై అవగాహన, పూర్వ బాల్య దశ ప్రాముఖ్యత ,పిల్లల సమగ్ర అభివృద్ధిలో పూర్వ ప్రాథమిక విద్య ఆవశ్యత, తరగతి గది నిర్వహణ, అభ్యసన మూలలుపై అవగాహన కల్పించి ఆమె చైతన్య పరిచారు. అదే విధంగా పిల్లల అభివృద్ధి పరిశీలన (అసైన్‌మెంట్) జూన్, జూలై నెలలకు సంబంధించిన సిలబస్, ప్రకృతి సందర్శన ప్రాముఖ్యత గురించి 3రోజులు అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రియదర్శిని పుస్తకంలో 9అంశాలను అంగన్వాడీ టీచర్లకు సహాయకారిగా ఉంటూ పాఠ్య ప్రణాళిక ఎందుకు, ఏలా ఉండాలి.... అనే విషయాలను తెలియజేయడంతో పాటు వివిధ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి స్పష్టమైన సూచనలు, నిర్వహణ ప్రక్రియను అవగాహన చేసుకోవడానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పూర్వ విద్యారంగంలో పనిచేస్తున్న వివిధ సంస్థల సహకారంతో పాఠ్యాంశాలు దానికి అవసరమైన ఇతర మెటీరియల్ ఖరారు చేయడం జరిగిందన్నారు. దుర్గాభాయి దేశ్‌ముఖ్ మహిళా సభ, సెంట్రల్ స్కేర్ ఫౌండేషన్, ప్రథం, అజీమ్ ప్రేమ్, జి ఫౌండేషన్ పాఠ్యాంశాలను సులభతరం చేయడం జరుగుతుందని సీడీపీవో దయామణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వి.లలితమ్మ, రమాదేవి, బి.వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జూలై 11 (ప్రభాతవార్త)**
కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను గురువారం బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులతో కలిసి జన్మదిన కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. బిజెవైఎం అధ్యక్షులు పబ్బు వంశీగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో బిజెపి నాయులు దూడల భిక్షం, బత్తుల జంగయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, ఉబ్బు బుచ్చయ్య, చిలుకని మల్లేశం, పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కట్ట కీష్ట, వెంకటేశం, శేఖర్, అంతటి నరేష్, ప్రవీణ్‌రెడ్డి, సంతోష్, పవన్, సన్ని, శివ, ఎం.దేవేందర్ తదితరులున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## రాయలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి దంపతులు




**నేలకొండపల్లి, జూలై 11 (ప్రభాతవార్త):**
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావుకు గురువారం హైదరాబాద్ లోని కార్యాలయం నందు కొర్లగూడెం ఎంపిటిసి మెంబర్, నేలకొండపల్లి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగూరి వాసవి, రేగూరి హనుమంతరావు



దంపతులు శాలువా కప్పి పూలబొకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావుకు నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ దోసపాటి కల్పన, దోసపాటి చంద్రశేఖర్ దంపతులు కల్సి శాలువా కప్పి పూలబొకేను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాక, తెలంగాణ రాష్ట్ర టిజిఐఐసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నిర్మల జగ్గారెడ్డిని వారు కల్సి శాలువా కప్పి పూలబొకేలను అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీని అడ్డుకోవడం బీఆర్ఎస్ నాయకుల అవివేకం

**అశ్వాపురం,జూలై11,(ప్రభాతవార్త).**



మెగా డీఎస్సీని అడ్డుకోవడం బీఆర్ఎస్ పార్టీ నాయకుల అవివేకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి రమేష్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుద్యోగ యువత భవిష్యత్తును తుంగలో తొక్కి ప్రశ్నాపత్రాల లీకులతోనే పదేండ్ల కాలం వెళ్లబుచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదాలో ప్రజలకు మేలు కలిగే విధంగా పనిచేయాలే తప్ప ప్రజాప్రయోజనాలను అడ్డుకోవడం సరికాదన్నారు. ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చినప్పటికీ బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదని విమర్శించారు.

## ఎస్.లింగోటంలో 'దివీస్' వాటర్ ప్లాంట్ ప్రారంభం

**చౌటుప్పల్, జూలై 11 (ప్రభాతవార్త)**
చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామంలో దివీస్ యాజమాన్యం రూ.5.36 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను పంచాయతీ కార్యదర్శి బి.జ్యోతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు వచ్చి నిధులు కేటాయించిన దివీస్ యాజమాన్యంకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా పరిశ్రమలు సైతం గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**పురోగతిలో ఉన్న పనులపై దృష్టి పెట్టాలి**

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**




**ఖమ్మం,జులై 11, ప్రభాతవార్త:**
అమ్మ ఆదర్శ పాఠశాలలు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ, ఇంజనీరింగ్‌శాఖ, మండల సమాఖ్యలతో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా కేటాయించిన పాఠశాలలు, పనుల పూర్తిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు ప్రారంభం అయి తరగతులు నడుస్తున్నట్లు అధికారులు వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని మంజూరు పనులు పూర్తి చేయాలన్నారు. పంచాయితీరాజ్ విభాగానికి 423 పాఠశాలలు కేటాయించగా, 248 పనులు పూర్తికాగా, 17చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు మున్సిపల్ ఇంజనీరింగన విభాగంచే 51పాఠశాలల పనులు చేపట్టగా, 30చోట్ల పనులు పూర్తికాగా, 21చోట్ల వివిధ దశల్లో ఉన్నాయన్నారు. విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా 177 పాఠశాలల పనులు చేపట్టగా 104 చోట్ల పూర్తయినట్లు, 73చోట్ల పురోగతిలో ఉన్నట్లు ఆయన అన్నారు. రోడ్లు, భవనాలశాఖచే 260 పాఠశాలల పనులకుగాను 112చోట్ల పూర్తయినట్లు, 148 చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. గిరిజ సంక్షేమశాఖ ఇంజనీరింగ్ విభాగంచే 44 పాఠశాలలు అభివృద్ధి పనులకు గాను 14చోట్ల పనులు పూర్తికాగా, 30చోట్ల పురోగతిలో ఉన్నాయన్నారు. నిధులకు ఎలాంటి సమస్య లేదని పూర్తయిన పనులకు వెంట వెంట ఎంబి రికార్డ్ చేసి, చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిడివోలు,ఎంఇఓలు మండల పరిధిలోని అధికారులతో సమీక్ష చేసి, మండలాల వారిగా పనుల పూర్తికి కార్యచరణ సమర్పించాలన్నారు. ఇంజనీరింగ్ అధికారుల ప్రతి పాఠశాల సందర్శన చేయాలని, పనుల పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. విద్య, వైద్యం ఎంతో ప్రాముఖ్యత గల అంశాలని, విద్యపరంగా వసతుల కల్పనకు అధికారులుగా ఇది మంచి అవకాశమని తెలిపారు. మంచి పాఠశాలలు, మంచి వసతులు ఉంటే పిల్లల జీవితాలు మెరుగుపర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుదన్నారు. వచ్చే నెల రోజుల్లో అన్ని పాఠశాలలు పనులు పూర్తయ్యేలా పకడ్బందీ కార్యచరణ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఈవో ఎస్.వినోద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల ఇఇలు, డిఇలు, ఏఇలు, పెనుబల్లి మండల సమైక్య అధ్యక్షరాలు, జిల్ల సమైక్య కోశాధికారి రాధిక, జిల్లాలోని మండల సమైక్య బాద్యులు తదితరులు పాల్గొన్నారు.



## మావోయిస్టుల వలన మీకు ఏ మాత్రం ఉపయోగం లేదు

**-మూఢనమ్మకాలను నమ్మకండి**

**-వైద్యశాలకు రండి ఆరోగ్యంగా ఉండండి**

**-ఆదివాసీల చెంతకు వైద్య సేవలు**

**-చెన్నాపురం హెల్త్‌క్యాంపులో ఎస్పీ రోహిత్‌రాజ్**

**చర్ల, ప్రభాతవార్త :**



అడవిలో ఉండే ఆది వాసీలను నమ్ము కుంటే ఏ మాత్రం ఉపయోగం లేదని, ఆదివాసీలకు వారు ఎటువంటి సహాయ సహకారాలు అందించరని, ఇటువంటి ఆదివాసీల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం పోలీ సులే శ్రద్ధ తీసుకుం టారని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ అన్నారు. గురువారం మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన చెన్నా పురంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్‌క్యాంపు ప్రారం భం సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. మూఢ నమ్మకాలను నమ్మవద్దని, దేవరల పసరవైద్యం వలన ఏ మాత్రం ఉపయోగం ఉండదని నిత్యం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి అలవాట్లు చేసుకోవాలని, ఏదైనా అనా రోగ్యం సమస్య వస్తే వెంటనే వైద్యశాలకు వెళ్ళాలని సూచించారు. చెన్నా పురంతో పాటు తదితర గ్రామాల ప్రజలు ఆరోగ్యం దృష్ట్యా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూ.కోటతో వైద్యశాలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, త్వరలో ఇతర సౌకర్యాల ఏర్పాటు జరుగుతుందని, త్వరలో ఇక్కడ నిత్యం డాక్టర్‌లు అందుబాటులో ఉంటారని అన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, వెంటనే మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్ మాట్లాడుతూ ... వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య శిభిరంలో స్త్రీ సమస్యలు (గైనకాలజీస్ట్), పిడియాట్రిషన్ (పిల్లల వైద్యులు), ఇతర వ్యాధులకు సంబంధించిన వైద్యచికిత్సలు అందించారు. ఈ కార్యక్రమంలో సీ.ఐ రాజువర్మ, ఎస్సై నర్సిరెడ్డి, వైద్యులు లోకేష్, శ్రీకాంతి, విజయరావు, సాయివర్ధన్, దివ్యనయన పాల్గొన్నారు.



## నిర్వాసితుల అభ్యంతరాలని పరిగణలోకి తీసుకోవాలి

**ప్రజల ఆరోగ్య జీవితాలతో ఆడుకోవద్దు**

**హైలే ఎలైన్మెంట్ మార్చాలని ఆందోళన**

**భూసేకరణ చట్ట విరుద్ధ నిబంధన ఉల్లంఘన**

**వి.వి.పాలెం వద్ద అఖిల పక్షం నిరసన**

**రఘునాథపాలెం, జులై 11, ప్రభాతవార్త:**
భూసేకరణ చట్ట విరుద్ధంగా నిబంధనలు ఉల్లంఘించి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం చేపట్టవద్దని నిరసిస్తూ గురువారం అఖిలపక్ష నాయకులు ఆందోళన నిర్వహించారు. రఘునాథపాలెం నుండి వి.వెంకటాయపాలెం మార్గం మద్యలో నాగపూర్ అమరావతి అలైన్మెంట్ ఉందని తక్షణమే మార్చాలని డిమాండ్ చేశారు. రైతులు నిర్వాసితులు పరిధిలో అభ్యంతరాలను పరిగణలో తీసుకోకుండా ఇష్టం వచ్చిన రీతిలో భూసేకరణ చేస్తే సహించే ప్రసక్తి ఉండదని హెచ్చరించారు. గతంలో జిల్లా కలెక్టర్‌కు అలైన్‌మెంట్ మార్పు కోసం నేషనల్ హైవే అధారిటికి రాశామని పేర్కొన్నారు. నేషనల్ హైవే అధారిటి నిబంధనల ప్రకారం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణాలు గ్రామాల్లో సమీప నగరాలు పట్టణాల్లో చేయకూడదని ఆందోళన కారులు వివరించారు. రఘునాథపాలెం మీదుగా వెంకటాయపాలెం మద్యలో నూతన కలెక్టరేట్‌ను అనుసరిస్తూ చేపట్టవద్దని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల సంఘం అఖిలపక్ష నాయకులు వేములపల్లి సుధీర్, బొంతురాంబాబు, నాగల్ల సుదీర్, మందన రవీంద్ర, బోజెడ్ల వెంకటయ్య, నల్లమోతు శ్రీనివాసరావు, వజ్జా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీవీ మాల్‌లో ఆషాడం మేళా..

**- 50 శాతం డిస్కౌంట్‌తో భారీ తగ్గింపు ధరలు**

**- మగువల మనస్సు దోచుకుంటున్న ఆఫర్లు**




**చుంచుపల్లి, జూలై 11 - ప్రభాతవార్త:**
వస్త్ర వ్యాపార ప్రపంచంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటూ సందర్భాన్ని బట్టి మగువల మనస్సు దోచుకునే ఆఫర్లు ప్రకటిస్తూ తిరుగులేని దిగ్గజంగా నిలుస్తుంది మన జీవీ మాల్... ఇప్పుడు ఆషాడం మాసం ప్రారంభం కావడంతో కేజీ సేల్స్‌తో పాటు 50 శాతం డిస్కౌంట్ ప్రకటించడంతో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వర్క్ శారీస్ మేళా, హ్యాండ్లూమ్ ఉత్సవ్, కాటన్ స్పెషల్ వెరీ రేర్ రేంజ్ అండ్ బెస్ట్ కలెక్షన్స్, కాంబో ఆఫర్స్, పట్టు, ఫ్యాన్సీ శారీస్‌పై 50 శాతం, లేడీస్ వేర్‌పై 33 శాతం, కేటలాగ్ శారీస్‌పై 20 శాతం, కిడ్స్ వేర్‌పై వన్ ప్లస్ వన్ ఆఫర్లు ప్రకటించారు. ఇంత భారీ మొత్తంగా ధరలు తగ్గించి డిస్కౌంట్లు ఇవ్వడం కేవలం మన జీవీ మాల్‌కే సాధ్యమని వినియోగదారులు చెప్పకనే చెప్తున్నారు. ఈ ఆఫర్లు చూసిన వారు, విన్నవారు కొనుగోలు చేసేందుకు బారులు తీరుతున్నారు.

## ఎస్‌బిఐటికి అటానమస్

**భారత ప్రభుత్వ యూనివర్శిటి గ్రాంట్స్ కమీషన్ వెల్లడి**

**హర్షం వ్యక్తం చేసిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ**





**ఖమ్మం, విద్యావిభాగం, జులై 11, ప్రభాతవార్త:**
యస్‌బిఐటి కళాశాలకు జెఎన్‌టియు అనుమతితో ప్రతిష్టాత్మక అటానమస్ స్టేటస్‌ను గురువారం భారత ప్రభుత్వ యూనివర్శిటి గ్రాంట్స్ కమీషన్ ప్రకటించటం పట్ల కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ అటాన్ మస్ స్టేటస్ రానున్న 10 సంవత్సరాలు అనగా 2024-25 నుండి 2033-2034 వరకు వర్తిస్తుందని ఆయన తెలియజేశారు. అటానమస్, న్యాక్‌ఏ రావడం ఒక మైలురాయి వంటిదని తెలిపారు. కేవలం హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లోని కళాశాలకు మాత్రమే దక్కిన ఈ హోదా ఇప్పుడు ఖమ్మం నగరంలో కేవలం తమ కళాశాలకు మాత్రమే దక్కడం గర్వకారణమని వారు అభిప్రాయపడ్డారు. ఈ స్వయం ప్రతిపత్తి వలన విద్యార్ధులు దూర ప్రదేశాలకు వెళ్లి వ్యయ ప్రయాసలు పడకుండా ఖమ్మంలోనే అత్యాధునిక ప్రమాణాలతో విద్యను అభ్యసించటానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు. అటాన్ మస్ స్టేటస్ వలన సిలబస్‌ను రూపొందించటానికి ఎకడమిక్ షెడ్యూల్స్, ఎవాల్యూయేషన్, రీసెర్చ్ తదితర ఉపయోగాలు ఉంటాయని తెలిపారు. అటానమస్ న్యాక్ ఏ గ్రేడ్ ఉన్న కళాశాలకు హెచ్‌సియల్, విప్రో,ఇన్ఫోసిస్ వంటి బహుళజాతి కంపెనీలు ప్లేస్మెంట్స్ కొరకు రావటం జరుగుతుందని విదేశి విద్య కోసం వెళ్లే విద్యార్ధులకు విదేశి యూనివర్శిటిల్లో ప్రవేశాలకు మెరుగైన అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. నిరంతర పర్యవేక్షణ, అత్యాధునిక ల్యాబ్స్, లైబ్రరీ, అర్హత కలిగిన అద్యాపక బృందంను నియమించటంలో రాజీ పడలేదని, ప్రపంచపోకడలకు అనుగుణంగా కళాశాలను తగిన విధంగా తీర్చిదిద్దడం వల్లనే తమకు ఇది సాద్యమైందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులకు, విభాగ అధిపతులకు, విద్యార్ధులకు వారి తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బిందాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ కుమార్, డా.జె.రవీంద్రబాబు, డా.యన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.